సూర్య
17వ వసంతంలోకి
నేటి దినపత్రిక
అనంతపురం జిల్లా | శ్రీ సత్యసాయి జిల్లా
సోమవారం | 25 డిసెంబరు 2023 | పేజీలు 10

ఆర్‌వైఎస్‌ఎల్ సీజన్ - 3

# క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

**- ప్రారంభించిన రాయదుర్గం యువనేత కాపు ప్రవీణ్ రెడ్డి సతీమణి కాపు అలేఖ్య**



**డి హీరేహాల్, మేజర్ న్యూస్ :** డి హిరేహాల్ మండలం పరిధిలోని జగనన్న జన్మదిన వేడుకల్లో భాగంగా ఆర్‌వైఎస్ఎల్ సీజన్ - 3 రాయదుర్గం యూత్ స్పోర్ట్స్ లీగ్ డి హిరేహాల్ మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను రాయదుర్గం యువనేత కాపు ప్రవీణ్ రెడ్డి సతీమణి కాపు ఆలేఖ్యా వదినమ్మ ప్రారంభించారు. జాజురుకల్లు గ్రామము టోల్ గేట్ సమీపంలో గ్రౌండ్ మైదానంలో కాపు ఆలేఖ్య వదినమ్మ టాస్ వేసి ఎం.హనుమాపురం వి/ఎస్ దొడగట్ట మొదటి మ్యాచ్‌ను ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులు పరిచయం చేసుకొని, కాసేపు బ్యాటింగ్ చేసి,మ్యాచ్ ను తిలకించి నిర్వాహకులను ఉత్సాహ పరిచారు. ఈ సందర్భంగా మండల నాయకులు అందరు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ఉండే క్రీడాకారులను వెలిగి తీయాలనే ఉద్దేశంతో ఈ మెగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించమన్నారు. గెలుపు ఓటములు క్రీడాకారులు సమానంగా మిగతా 3లో

జగనన్న చేసిన సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్దాం - ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి 05
కమ్ముకుంటున్న మంచు దుప్పటి 05
ప్రజలకు వైద్య సేవలు అందించడమే లక్ష్యం - శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయ అభివృద్ధి సంఘం 06
కల్లూరులో పత్ర కులస్తుల భారీ ర్యాలీ.. 08

## వారం పరిధిలో రెండు భారీ రోడ్డు ప్రమాదాలు

- ప్రాణాలు కోల్పోయిన ఏడు మంది
- జాతీయ రహదారుల్లో తరచూ రోడ్డు ప్రమాదాలు
- ప్రమాద హెచ్చరికలు లేక తీవ్ర అవస్థలు

జాతీయ రహదారులు రక్తం మొడుతున్నాయి. రహదారి వెంబడి భయానక పరిస్థితి నెలకొంది. అనంతపురం జిల్లాలో వారం రోజుల పరిధిలో రెండు భారీ రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకోవడంతో రహదారి వెంబడి వెళ్లే ప్రయాణికులు ప్రాణాలు అరచేతుల్లో పెట్టుకొని వెళ్లే పరిస్థితి నెలకొంది.

# రక్తమోడుతున్న రహదారులు



**అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్ :** అనంతపురం నగర శివారులోని కురుగుంట సమీపంలో బండల లోడుతో వెళ్తున్న లారీని ఐచర్ వాహనం ఢీకొనడంతో కర్ణాటక రాష్ట్రంలోని రాయచూరు జిల్లా హిరీయురు గ్రామానికి చెందిన ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు. నిద్రమత్తులో డ్రైవర్ ముందు ఆగి ఉన్న లారీని వేగంగా వచ్చి ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ముందు ఆగి ఉన్న లారీ టైరు పంచర్ కావడంతో ఎలాంటి ప్రమాద సూచికలు పెట్టకుండా రోడ్డుకి అవతల నిలిపి ఉండడంతో గమనించని ఐచేర్ వాహనం డ్రైవర్ వేగంగా వచ్చి ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. దీంతో ముగ్గురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోవాల్సిన పరిస్థితి నెలకొంది. శనివారం తెల్లవారుజామున గార్లదిన్నె సమీపంలోని కల్లూరు జాతీయ రహదారిపై బియ్యం లోడుతో వెళ్తున్న ట్రాక్టర్ను వోల్వో బస్సు వెనుక నుంచి ఢీకొనడంతో జిల్లాలోని గుత్తి మండలం మాముడూరు గ్రామానికి చెందిన నలుగురు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు.

మిగతా 04 ››



కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న

## సంక్షేమ పథకాలు ప్రతి లబ్ధిదారునికి చేరాలి

**కేంద్ర కమ్యూనికేషన్ శాఖ మంత్రి దేవసింగ్ చౌహాన్ వెల్లడి**

**లేపాక్షి మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన లేపాక్షి గ్రామంలో వెలిసిఉన్న శ్రీ వీరభద్ర స్వామి దేవాలయమునకు ఆదివారం ఉదయం టెలికమ్యూనికేషన్స్ ఆఫ్ ఇండియా కేంద్ర సహాయ మంత్రి దేవ సింగ్ చౌహాన్ ఆలయాన్ని సందర్శించారు. వీరికి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు చేసినారు వీరికి దేవాదాయ శాఖ తరపున ఆలయ మర్యాదలతో సత్కరించి నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యాటక కేంద్రమైన లేపాక్షి ఆలయంను యునెస్కో గుర్తింపు కోసం కృషిచేస్తామని తెలిపారు. అదేవిధంగా స్థానిక లేపాక్షిలోని ఓరియంటల్ ఉన్నత పాఠశాల నందు నిర్వహించిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంకు ఆయన ముఖ్యఅతిథి గా విచ్చేసారు. అనంతరరం జరిగిన సమావేశంలో మాట్లాడు తు లేపాక్షి ఆలయంను సందర్శించడానికి రాష్ట్రంలోనే కాకుండా ఇతర దేశాల నుండి కూడా అనేక మంది పర్యాట కులు విచ్చేస్తుంటారని, ఇప్పటికే లేపాక్షిని యునెస్కో తాత్కాలిక జాబితాలో చేర్చిందని గుర్తు చేసారు. అయితే కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను అర్హులై న వారందరికి అందజేస్తా మని తెలిపారు. ఇందు కోసం అందరం సమన్వయంతో పనిచేద్దామని ప్రతిజ్ఞ చేయిం చారు. అనంతరం డిఆర్డిఏ ఆధ్వర్యంలో లబ్దిదారులకు రూ. 1.45 కోట్లు చెక్కును పంపిణి చేసారు. పెనుకొండ సబ్ కలెక్టర్ అపూర్వచరత్,డిఆర్డిఏ పీడి నరస య్య,గ్రామ సర్పంచ్ ఆదినారాయణ, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షు డు విష్ణువర్ధన్ రెడ్డి, సెంట్రల్ సీఎం డైరెక్టర్ రమేష్ రెడ్డి, వికసిత్ భారత్ సంకల్ప యాత్ర జిల్లా కన్వీనర్ మేలుకుర్తి హరి,వైస్ ఎంపిపి అంజిరెడ్డి,ఎంపిడిఓ నరసింహనాయుడు, డిప్యూటీ తహసిల్దార్ కుమారస్వామి రెడ్డి అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## అనంతపురం జిల్లా ప్రజలకు క్రిస్మస్ పర్వదిన శుభాకాంక్షలు

**జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్**



**అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా ప్రజలకు ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ క్రిస్మస్ పర్వదినం శుభాకాంక్ష లు తెలియజేశారు. క్షమ, దయ, ప్రేమ ,కరుణ...అందరినీ ప్రేమించా లి, సేవాభా వం, స్నేహభావంతో మెలగాలి' అనే క్రీస్తు బోధనలు సర్వమాన వాళికి అనుసరణీయ మని పేర్కొన్నారు. ప్రేమాభిమానాన్ని, సేవాతత్పరతను, క్షమాగుణాన్ని బోధించిన యేసు క్రీస్తు జన్మదినం అందరికీ పర్వదిన మన్నారు. మహనీయుని జన్మదినాన్ని స్మరించుకుంటూ సంతోషంగా వేడుకగా జరుపుకోవాలని ఎస్పీ ఆకాంక్షించారు.

వైభవంగా శ్రీకృష్ణదేవరాయల

## విగ్రహావిష్కరణ



**బుక్కపట్నం మేజర్ న్యూస్**

సత్యసాయి జిల్లా బుక్కపట్నం మండల కేంద్రంలో ఆదివారం శ్రీకృష్ణదేవరాయల విగ్రహావిష్కరణ ను అంగరంగ వైభవంగా రాష్ట్రస్థాయి నాయకు లచే ఘనంగా విగ్రహవిష్కరణ చేశారు ఈ కార్యక్రమంలో బుక్కపట్నం మండల కేంద్రంలో పండగ వాతావరణం నెలకొంది అతిరథ మహా రతుల ఆధ్వర్యంలో రాష్ట్ర నలుమూలల నుండి బలిజ సోదరులు ముఖ్యమైన నాయకులు శ్రీకృష్ణదేవరాల విగ్రహానికి విచ్చేసి కోలాహ లంగా సాంస్కృతిక కార్యక్రమాల మధ్య ఆహ్లాదక రంగా శాంతియుత వాతావరణంలో పుట్టపర్తి బుక్కపట్నం కొత్తచెరువు ప్రధాన రహదారి గుండా ద్విచక్ర వాహనాలతో ర్యాలీ నిర్వహించి అంగరంగ వైభవంగా మధ్య శ్రీకృష్ణ రాయల విగ్రహాన్ని ఆవిష్కరించారు విగ్రహ ప్రత్యేకత 600 కేజీలు కాంస్యం మరియు పంచలోహాలు కలిపి తయారుచేయబడింది ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున బలిజ సోదరులు గ్రామ పెద్దలు మరియురాష్ట్ర కాపునాడు అద్యక్షుడు నారాయణ స్వామి రాయల్, జనసేన రాష్ట్ర కార్యదర్శి ఆమంచి స్వాములు,టౌన్ బ్యాంక్ చైర్మన్ జేఎల్ మురళి, కెటిబి రాష్ట్ర అధ్యక్షుడు దాసరి రాము, రాయలసీమ మహా బలిజ సంఘం అధ్యక్షుడు పాములరాయి వెంకటేష్,

మిగతా 03 ››



## డప్పు కళాకారులకు అండగా ఉంటాం

ముక్కోటి అంబిక సేవా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దంపెట్ల శివ

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** జిల్లాలోని డప్పు కళాకారులకు తమ ట్రస్టు తరుపున అన్ని విధాలా అండగా ఉంటామని ముక్కోటి అంబిక సేవా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దంపెట్ల శివ పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఎంహెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన డప్పు కళాకారుల సన్మాన సభ కు దంపెంట్ల శివ ముఖ్య అతిథిగా హాజరై సన్మానించారు. ఆయన మాట్లాడుతూ ప్రజలకు సమాచారాన్ని అందించే, ఫంక్షన్లలో ముఖ్య పాత్ర పోషించే డప్పు కళాకారులను గౌరవించడం ఆనందంగా ఉందన్నారు. వారిని చిన్న చూపు చూడకుండా సమాజంలో మన తోటివ్యక్తుల్లా చూడాలన్నారు. భగత్ సింగ్ కాలనీలో మృతి చెందిన డప్పు కళాకారుడు శేఖర్ కుటుంబానికి రూ.10,000 ఆర్థిక సహాయాన్ని ట్రస్టు తరుపున అందజేస్తామని చైర్మన్ తెలిపారు. జిల్లాలోని ప్రతి పంచాయితీకి ట్రస్టు తరుపున 10 డప్పులు అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమానికి విచ్చేసిన ప్రజానీకానికి ట్రస్టు తరుపున భోజన సౌకర్యం కల్పించారు.

## మాదిగలకు రాజకీయ ప్రాధాన్యతనివ్వాలి

ఎంహెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పసలూరి ఓబిలేసు



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** మాదిగలకు రాజకీయ పార్టీలు ప్రాధాన్యత ఇవ్వాలని మాదిగ హక్కుల పోరాట సమితి (ఎంహెచ్ పిఎస్ )రాష్ట్ర అధ్యక్షులు పసలూరి ఓబిలేసు డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద ఎంహెచ్ పిఎస్ రాయలసీమ మహాసభలు నిర్వహించారు. తొలుత ఆర్ట్స్ కాలేజి నుంచి సప్తగిరి సర్కిల్ మీదుగా అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఓబిలేసు మాట్లాడుతూ జనాభా దామాషా ప్రకారం మాదిగలకు సీట్లు కేటాయించాని కోరారు. భూమి లేని డప్పు కళాకారులకు ప్రభుత్వం భూమి మంజూరు చేయాలన్నారు.వారి పిల్లలకు విద్యారంగంలో ప్రాధాన్యతనివ్వాలన్నారు. ఎస్సీ, ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. దళిత ప్రభుత్వ త్వరితగతిన పదోన్నతులు కల్పించాలన్నారు. ప్రైవేట్ రంగంలో కూడా రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు. అనంతరం డప్పు కళాకారుల పింఛన్ సాధన ఉద్యమంలో పని చేసిన నాయకులకు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎసిఎస్ బి రాష్ట్ర అధ్యక్షులు ఎస్ కే రఘు, దంపెట్ల శివ, ఎంహెపి ఎస్ నాయకులుకె ఎస్ రాజేష్, సన్నీ, జిసి వెంకటసులు, మదిగుబ్బ ఓబుళప్ప, వెంగళ ఆదినారాయణ,రుద్రయ్య, వెంకటసుబ్బయ్య, బుల్లెట్ ఓబిలేసు, రవి, రామలింగ, కుళ్లాయప్ప, శంకరనారాయణ, అంజి,వెంకటరాముడు,ఈశ్వరయ్య, అంజనప్ప, దాసరి ఆదినారాయణ, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు సేఫ్టీ కిట్ల పంపిణీ



**రాయదుర్గం టౌన్ న్యూస్ :** రాయదుర్గం నియోజకవర్గం లో వంద మంది రైతులకు అతీతక్కువ ధరలకే సంకల్ప రిటైల్ వ్యవసాయ కిట్లను పంపిణీ చేయనున్నట్లు అగ్రికల్చర్ డెవలప్మెంట్ ఆఫీసర్ అనిల్ పేర్కొన్నారు. రైతుల సమస్యలు దృష్టిలో పెట్టుకొని 100 మంది రైతులకు పురుగుమందులు, స్ప్రేమందులు, సూక్ష్మ పోషకాలు సంకల్ప వ్యవసాయ ఫెర్టిలైజర్స్ దుకాణంలో అందుబాటులో ఉంటాయని సూచించారు. ఈ సదా అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకొని అధిక దిగుబడులు పెంచేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ మేనేజర్ ప్రసాద్, వ్యవసాయ మార్కెటింగ్ కెమెరో త్రిపాల్, ఏరియా మేనేజర్ కిరణ్ లు పాల్గొన్నారు.

## రౌడీషీటర్లు, కిరాయి హంతకులకు కౌన్సెలింగ్



**అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ఆదేశాల మేరకు ... కఠోర హత్యలు, హీనమైన నేరాలకు పాల్పడి ఏ కేటగిరీలో ఉన్న జిల్లాలోని రౌడీషీటర్లు, కిరాయి హంతకులకు ఆయా పోలీసు స్టేషన్లకు పిలిపించి కౌన్సెలింగ్ నిర్వహించారు. వీరి ప్రస్తుత జీవన విధానం మరియు స్థితిగతులపై ఆరా తీశారు. ఏ చెడు పని చేసినా పోలీసులకు తెలిసిపోతుందనే విషయం గుర్తుంచుకుని మసలు కోవాలని సూచించారు. తోక జాడించి అల్లర్లు, అలజడులకు పాల్పడినా... చెడునడత ్తో ఇతరుల్ని ఇబ్బంది పెట్టినా... నేరాలకు ఒడిగట్టినా ఎవర్నీ ఉపేక్షించమని హెచ్చరించారు.

# వైసీపీ ప్రభుత్వంలో ఎస్సీ కార్పొరేషన్ నిర్వీర్యం

-ఎమ్మార్పీఎస్ రాయలసీమ జిల్లాల అధికార ప్రతినిధి



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** వైసీపీ ప్రభుత్వం హాయంలో ఎస్సీ కార్పొరేషన్ నిర్వీర్యమైందని, నిరుద్యోగ యువతి, యువకులకు ఒక్క సబ్సిడి రుణం కూడా ఇవ్వలేదని ఎమ్మార్పీఎస్ రాయలసీమ జిల్లాల అధికార ప్రతినిధి అక్కులప్ప మాదిగ మండిపడ్డారు. శనివారం ఆయన నగరంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ గతంలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ప్రతి ఏడాది సబ్సిడి రుణాలు మంజరయ్యేవని, ఎంతో మంది ఎస్సీ,ఎస్టీ నిరుద్యోగ యువతి,యువకులు వాటిని పొంది స్వయం ఉపాధి పొందేవార న్నారు. నాలుగున్నర ఏళ్లుగా కార్పొరేషన్ చైర్మన్లు పదవులు ఇచ్చారు తప్ప నిధులు కేటాయించలేదని ధ్వజమెత్తారు. గతంలో ఉన్న అంబేద్కర్ విదేశీ విద్య దీవెనకు ప్రభుత్వం పేరు మార్చి సీఎం జగన్ పేరు పెట్టడం సరైంది కాదన్నారు. ఎస్సీలకు గతంలో 27 సంక్షేమ పథకాలు అందేవని, వాటి అన్నింటిని వైసీపీ ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. బెస్ట్ అవైలబుల్ స్కీమ్ ద్వారా నిరుపేద ఎస్సీ విద్యార్థులు ప్రైవేట్ స్కూలల్లో ఉచిత విద్య పొందేవారని, ఆ స్కీమ్‌ను కూడా రద్దు చేసి అన్యాయం చేసిందన్నా రు. గ్రామీణ ప్రాంతాల్లో భూమి లేని నిరుపేద ఎస్సీ,ఎస్టీలకు 8వ విడత ద్వారా భూమి పంపిణి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఎం.రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి కౌకుంట్ల రవి, ఉరవకొండ తాలుకా అధ్యక్షులు చెన్నప్ప మాదిగ, పార్లమెంట్ ఉపాధ్యక్షులు రాయంపల్లి వెంకటేష్, తాలుపా ఉపాధ్యక్షుడు సురేష్ మాదిగ పాల్గొన్నారు.



## సామాజిక సువార్త సేవకు చల్లా కిషోర్ చౌదరికి పురస్కారం... ఘనంగా సన్మానం

**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** క్రిస్మస్ పండగ సందర్భంగా అనంతపురం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వం అధికార క్రిస్మస్ లో సామాజిక అవార్డు గ్రహీత సువార్త రత్న చల్ల కిషోర్ చౌదరిని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ కేతన్ గార్గ్ వారి ఆధ్వర్యంలో అనంతపురం శాసనసభ్యులు అనంత వెంకటరామిరెడ్డి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ ఉర్దూ అకాడమీ చైర్మన్ చవ్వా కోగటం తదితరులు సేవా అవార్డు గ్రహీత సువర్తరత్న చల్లా కిషోర్ చౌదరిని ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు నెహెమ్యా నాగరాజు, సీనియర్ పొలిటిషియన్ చల్లా రాజశేఖర్ చౌదరి తదితరులు ఆయనను అభినందించారు.



## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి డాక్టర్ విజయ్ పాల్ రెడ్డి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ విజయ్ పాల్ రెడ్డి నగర ప్రజలకు సూచించారు. ఆదివారం స్థానిక ఐదవ డివిజన్ పరిధిలోని శ్రీనివాస్ నగర్, ఖాజా నగర్ ప్రాంతాలలో అనంత నగర అభివృద్ధి సాధన సమితి వ్యవస్థాపకులు ఎం. జయ ప్రకాష్ నారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేషస్పందన లభించింది. ఈ సందర్భంగా 150 మందికి పైగా ఉచితంగా వైద్యం అందించి మందులు పంపణీ చేశారు. ప్రతి ఇంటిలో వారానికొకసారి డ్రై డే ని పాటించాలని అనవసరంగా నీటిని నిల్వ ఉంచరాదని, నీరు నిల్వ ఉండటం ద్వారానే దోమలు వృద్ధి చెందుతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సమితి సభ్యులు విజయ్, ప్రకాష్, వెంకట్, సాయి కుమార్, ఇమ్రాన్, బుజ్జి, భాను తదితరులు పాల్గొన్నారు.



## జిల్లాలో కార్డన్ సెర్చ్ ఆపరేషన్‌లు గ్రామాలు, పట్టణ కాలనీలలో తనిఖీలు

**అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ఆదేశాల మేరకు పోలీసులు జిల్లా వ్యాప్తంగా ఆదివారం కార్డెన్ సెర్చ్ ఆపరేషన్లు చేపట్టారు. సి.ఐ లు, ఎస్సైల ఆధ్వర్యంలో పోలీసులు పాత నేరస్తులు, రౌడీషీటర్లను మరియు కర్నాటక మద్యం, నాటు సారా, గుట్కా నియంత్రణ కోసం అనుమానితుల/ పాత కేసుల్లోని నిందితుల ఇళ్లల్లో మరియు పశు వుల పాకలు, గడ్డి వాము ప్రాంతాలలో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. అనుమానితుల వివరాలను లోతుగా చెక్ చేశారు. ఆయా గ్రామాలలో ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించారు. గ్రామసభలు నిర్వహించి ప్రశాంతంగా జీవించాలని సూచనలు చేశారు. ఎలాంటి అల్లర్లకు వెళ్లకూడదని కోరారు.

## క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని బైక్ ర్యాలీ




**చిలమత్తూరు, మేజర్ న్యూస్ :** ప్రభువైన యేసు క్రీస్తు యొక్క జన్మదినమైన క్రిస్మస్ పర్వదినాన్ని గురించి శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రిన్స్ ఆఫ్ పీస్ చర్చ్ సభ్యులు చిలమత్తూరు టౌన్ నుండి చెక్‌పోస్టు వరకూ నగరంలోని ప్రజలకు క్రిస్మస్ శుభకాంక్షలు తెలియజేస్తూ బైక్ ర్యాలీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాస్టర్ హనోక్ బాబు అలాగే అనేక మంది సంఘ సభ్యులు పాల్గొనడం జరిగింది.

## ఎస్ఎస్‌వైవీవీఎన్ స్కూల్ విద్యార్థుల అద్భుత ప్రదర్శన

**చిలమత్తూరు, మేజర్ న్యూస్ :** చిలమత్తూరు మండల కేంద్రంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన వికసిత్ భారత్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన కేంద్ర మంత్రి దేవసింగ్ చౌహాన్ ఆదివారం పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రజలకు అందజేస్తున్న అనేక సంక్షేమ పథకాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా చిలమతూర్ మండల కేంద్రం లో వున్న ఎస్ఎస్‌వైవీవీఎన్ స్కూల్ విద్యార్థుల డాన్స్ మరియు దేశభక్తి గీతాలకు ప్రదర్శన అందరినీ ఆకర్షించే విధంగా ప్రదర్శన కనపరిచారు. కార్యక్రమం అనంతరం కేంద్రమంత్రి దేవ్ సింగ్ చౌహాన్ స్కూల్ విద్యార్థుల కు పలకరిస్తూ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగస్తులు మరియు బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# కురుబలంతా ఐక్యంగా ఉందాం

## - బీసీ కమిషన్ మెంబర్ కిష్టప్ప - మాజీ జిల్లా జడ్జ్ పిలుపు

**అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్ :** కురుబలు ఐక్యంగా తమకు రావాల్సిన హక్కులను సాధించుకుందామని మాజీ జిల్లా జడ్జ్, రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యుడు కిష్టప్ప పిలుపునిచ్చారు. కర్నూలు జిల్లాలోని ఆలూరు నియోజకవర్గం పరిధిలో ఆదివారం నిర్వహించిన మదారి కురువ మదాసి కురువ మహా సింహ గర్జన కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీసీ కమిషన్ నెంబర్ కిష్టప్ప ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మదారి కూరువ మదాసి కురువ మహా సింహ గర్జన కర్నూలు జిల్లాలో నిర్వహించడం అత్యంత గర్వకారణమని కొనియాడారు. కురువలు రానున్న ఎన్నికల్లో తమ సత్తాను చాటాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో అత్యంత బలవంతమైన శక్తిగా కురువలు అవతరించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయనను ఘనంగా సన్మానించారు.

# వైఎస్సార్ బీమా రూ.10వేలు తక్షణ సాయం అందజేత



**డి.హీరేహాల్, మండలం న్యూస్ :** డి. హీరేహాల్ మండల పరిధిలో పులకుర్తి గ్రామంలో అంబాపురం వంద్రప్ప(46) గల వ్యక్తి ఆకస్మిక మృతి చెందడం జరిగింది. ప్రభుత్వ విప్ శాసనసభ్యులు కాపు రామచంద్రారెడ్డి ఆదేశాల మేరకు. వైస్సార్ బీమా లక్ష రూపాయలు వర్తించడం జరిగింది. ఆ కుటుంబానికి మట్టి ఖర్చుల కోసం తక్షణ సాయం కింద 10000 పదివేల రూపాయలు అందజేయడం జరిగింది. శాసనసభ్యులు ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ అధ్యక్షులు చంద్ర, ఉప సర్పంచ్ లక్ష్మణ, సున్నం జాంబన్న, నాగరాజు, వీరేష్, వెల్ఫేర్ అసిస్టెంట్ దివ్య, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించేంత వరకు సమ్మెను కొనసాగిస్తాం

## కలెక్టరేట్ ఎదుట ఐదవ రోజు కొనసాగిన సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఎస్ ఎస్ ఏ జెఎసి జిల్లా చైర్మన్ కె విజయ్ అధ్యక్షతన జిల్లా కలెక్టరేట్ వద్ద ఆదివారం 5వ రోజు సమ్మె కొనసాగింది. ఈ సందర్భంగా సమగ్ర శిక్ష సమగ్ర శిక్ష ఉద్యోగులు మోకాళ్లపై కూర్చుని నిరసన తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉద్యోగులు ఎంఈఓ కార్యాలయాలు మూసివేసి సమ్మెలో పాల్గొన్నారు.ఈ సమ్మెకు పోర్టో రాష్ట్ర అధ్యక్షుడు కరణం హరిక్రిష్ణ,పెద్దన్న, లక్ష్మీ నారాయణ,వెంకట నారాయణ, పి ఆర్ టి యు నాయకులు పురుషోత్తం, యుటిఎఫ్ నాయకులు గంగాధర్, ఏపీటీఎఫ్ బాల పెద్దన్న, ఓబులేసు,బుక్కరయసముద్రం,టీచర్స్ తిప్పే స్వామి, రామాంజినేయ్యు,జగదీష్ ఖరిముల్ల మద్దతు తెలియచేశారు. సమగ్ర శిక్ష ఉద్యోగులు, డేటా ఏంటి ఆపరేట ర్లు, ఎంఐ కోఆర్డినేటర్లు మండల అకౌంటెంట్లు,సిఆర్పిలు, మెసెంజర్లు పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్లు, ఐఈఅర్టిలు,సైట్ ఇంజనీర్లు డిపివో సిబ్బంది, మరియు కె జి భి వి సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్ర్యమములో సిఆర్పి నాయకులు రాము రామాంజనే యులు, ప్రభాకర్,సునీత, డేటా ఎంట్రీ ఆధాంబి,మండల్ లెవెల్ అకౌంటెంట్ నజియ ,రామమోహన్, మెసెంజర్ కుంటేన్న, లింగరాజు, డిపివో సిబ్బంది మనోహర్ వాణి, రాజేశ్వరి, లీలావతి కల్యాణి ,తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీకృష్ణదేవరాయల విగ్రహావిష్కరణ.

మొదటి పేజీ తరువాయి



రాయలసీమ మహా బలిజ సంఘం మహిళ అధ్యక్షరాలు అడ్వకేట్ పద్మజ,ఉపాధ్యక్షు రాలు నిత్య భారతి,అనంతపూ ర్ డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య, అరెటి ప్రకాష్, జనసేన జిల్లా ఉపాధ్యక్షుడు లాయర్ జయరాం, జనసేన జిల్లా కార్యదర్శి పత్తి చంద్రశేఖర్, జనసేన లీగల్ సెల్ మురళి, రాయల్ మురళి, ఏవీఎస్ రాంబాబు, అర్ఫిఫ్ రెడ్డి శేఖర్ రాయల్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారిని దిగ్బంధించిన ఎమ్మార్పీఎస్ నాయకులు



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురము రూరల్ మండలం కురుగుంట గ్రామ పంచాయతీలో దళితులకు కేటాయించిన ఇళ్ల స్థలాలను దౌర్జాన్యంగా ఆక్రమించుకునేందుకు వైసీపీ నాయకులు ప్రయత్నిస్తున్నారని, తమకు న్యాయం చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు ఆదివారం సొములదొడ్డి గ్రామం వద్ద జాతీయ రహదారిని దిగ్బంధించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలను రూరల్ పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు.ఈ సందర్భంగా బీసీఆర్ దాస్ మాట్లాడుతూ కురుగుంటలో గ్రామంలో 41 సర్వే నంబర్‌లో పట్టాలు ఇచ్చిన స్థలం లో ఇల్లు నిర్మాణం కొరకు నాటుకున్న బండలను పగలకొట్టి లక్షల రూపాయలు నష్టం చేసి దళితులను మానసిక క్షోభకు గురి చేసిన వైసీపీ కన్వీనర్ మాదన్న, అర్జునప్ప ,లింగమయ్య, డాక్టర్ శీనప్ప ల పై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. సర్వే నంబర్ 41/1 , 41/3, 41/3బి లో ఎమ్మార్పీఎస్ కార్యకర్తలకు ఇచ్చిన స్థలాల్లో రాజకీయ నాయకుల అండతో దౌర్జ్యన్యంగా మా స్థలములో నాటిన దిమ్మలను తొలగించాలని డిమాండ్ చేశారు. పై సర్వే నంబర్ లో మాకు ఇచ్చిన పట్టాలకు వెంటనే సర్వే చేసి ఇవ్వాలని మరియు హై కోర్టు ఆర్డర్ ను దిక్కరించి, దళితులను నమ్మించి మోసం చేసి వైసీపీ నాయకులకు సర్వే చేసి ఇచ్చినందున సర్వేయర్ ప్రతాప్ రెడ్డి ని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో ఎమ్మార్పీఎస్ నాయకులు సూరి, ఆది,శివ, కదిరప్ప,కుమార్, వీడియో శివ, మారెప్ప, బాల నారాయ ణ,ఒబులపతి, కొండ, సురేష్, మల్రాయుడు, తిప్పన, పెద్దలయ్య, చైతన్య, భూపతి, మద్దిలేటి తదితర 80 మంది వరకు పాల్గొన్నారు.



## ఏపీ రైతు సంఘం అనంతపురం జిల్లా

# 13వ మహాసభలకు తరలిరండి

## - ఏపి రైతు సంఘం పిలుపు

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** పామిడి మండల కేంద్రములో రైతు సంఘము మండల మహసభలకు షాదీఖానాలో సీపీఐ మండల కార్యదర్శి నాగరాజు అధ్యక్షత వహించగా, ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా ఏపి రైతు సంఘము జిల్లా ప్రధాన కార్యదర్శి డి చిన్నప్ప యాదవ్, గుంతకల్లు సీపీఐ నియోజక వర్గ కార్యదర్శి వీరబద్రస్వామి, రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి రామాంజినేయులు, రైతు సంఘము జిల్లా ఉపాద్యక్షులు, మధుయాదవ్ నీయోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ రహీమ్, సీపీఐ సీనీయర్ నాయకులు చౌడప్ప, రాందాసు, రాజు పాల్గోనడం జరిగింది. ఈ సంధర్భంగా డి చిన్నప్ప యాదవ్, వీరభద్రస్వామి మాట్లాడుతూ, జిల్లాలో కరువు సహయక చర్యలు చేపట్టాలి రైతులను అన్ని విధాలుగా ఆదుకోవాలి జిల్లాలో ఖరీఫ్లో రైతులు నష్టపోయారు రబీలో రైతులకు కూడా నష్టపోవడం జరిగింది మరియు హెచ్.ఎల్.సి, హంద్రీనీవా కింద పంటలు కూడా ఎండిపోతున్నాయి దీనికి పూర్తిగా పాలకపక్షం ప్రాజెక్టు అధికారుల వైఫల్యమే ముందస్తు ప్రణాళిక లేకుండా ప్రాజెక్టు నుంచి నీళ్లు వృధాగా సముద్రం పాలయ్యాయి. అందువల్ల ఈ సంవత్సరం రైతులందరూ పూర్తిగా నష్టపోయి అప్పుల పాలయ్యారు రైతులకు ఆత్మహత్యలు శరణ్య మే అందుకోసం కరువు మండలాలుగా ప్రకటించి చేతులు దులుపుకోవడం చాలా దుర్మార్గం ఇప్పటికైనా జిల్లా రైతాంగానికి స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం పంటల బీమా, పంట నష్టపరిహారం అందించాలి, రైతు ఆత్మహత్యలు నుండి కాపాడాలి, హంద్రీనీవా కింద ఎండిపోతున్న పంటలకు తక్షణమే నీటిని విడుదల చేయాలి డిమాండ్ చేస్తున్నాము. ఇంకా అనేక డిమాండ్లపై ఈ నెల 29వ తారీకు అనంతపురం జిల్లా కేంద్రంలోని బిజిఆర్ కళ్యాణమండపం నందు ఏపీ రైతు సంఘం 13వ జిల్లా మహసభలు జరగబోతున్నాయి. ఈ మహాసభలకు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర నాయకత్వం సీపీఐ జిల్లా కమిటీ హాజరు కాబోతుంది. ఈ మహాసభలలో జిల్లా రైతు సంఘం ఎదుర్కొంటున్న రైతాంగ సమస్యల పైన చర్చించి రైతాంగ సమస్యల పరిష్కారం కోసం ప్రణాళికలు రూపొందించుకుని ఉద్యమ కార్యచరణ రూపోదిద్దాము అందుకోసం జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున రైతులు, రైతు ప్రతినిధులు రైతు సంఘము నాయకులు కలసి వచ్చి ఈ మహాసభలు జయప్రదం చేయాలని పిలుపునివ్వడమైనది. ఈ కార్యక్రమంలో నాగేంద్ర ఈశ్వరయ్య, కోదండరామిరెడ్డి రామసుబ్బారెడ్డి, దేవరాజు, సుధాకర్ రెడ్డి, నాగయ్య, సుంకయ్య, రాముడు, బాలయ్య, ముత్యాల్ రెడ్డి, సూర్య నారాయణరెడ్డి, రైతు సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌వైఎస్‌ఎల్ సీజన్ - 3

# క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

మొదటి పేజీ తరువాయి

తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ భోజ్ రాజ్ నాయక్, మండల వైసిపి కన్వీనర్ ఎం. వన్నురస్వామి, జిల్లా వైసిపి ఉపాధ్యక్షుడు రాళ్ల తిమ్మరెడ్డి, మండల బిసి సెల్ అధ్యక్షుడు పులకుర్తి చంద్ర, మండల మైనారిటీ నాయకుడు రహంతుల్ల, మండల సర్పంచులు ఓబులాపురం మల్లికార్జున, శ్రీనివాసులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సూర్యప్రభలో శ్రీ మణికంఠస్వామి దర్శనం

**ఓబుళదేవరచెరువు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రానికి సమీపంలో ఎం. కొత్తపల్లి బంగారు బండపై వెలసిన శ్రీధర్మ శాస్త అయ్యప్ప స్వామివారి నవరాత్రి ఉత్సవ



కార్యక్రమంలో భాగంగా ఆదివారం 9వరోజు (చివరి రోజు) ప్రత్యేకంగా అలంకరించి సూర్య ప్రభ కాంతిలో శ్రీమణికం ఠదు దర్శనమి చ్చారు. ఓడిచెరువు, వడ్డివారి పల్లి, ఎం.కొత్తపల్లి తది తర గ్రామ పురవీధుల్లో భక్తుల దర్శనర్థం ఊరేంగింపు నిర్వహిం చినట్లు ఆలయ నిర్మాణ సంకల్పకులు పచ్చార్ల ఆంజనేయులు నాయుడు తెలిపారు. ఘంటా శ్రీనివాసులు వందలాది మంది భక్తులకు తీర్థప్రసాదాలు అందిం చగా,అయ్యప్పస్వామి మాలధారణ భక్తులకు ఎం. కొత్తపల్లి గ్రామానికి చెందిన సాఫ్టవేర్ సురేష్ రాత్రి పూట అల్పాహారం బిక్ష ఏర్పాటు చేసినట్లు అయన తెలిపారు.

# ఘనంగా ముత్యాల పల్లకోత్సవం

**రాయదుర్గం, మేజర్ న్యూస్ :** రాయదుర్గం మండలంలోని ఆయాతపల్లి,



గుమ్మగట్ట మండలం 75 వీరా పురం గ్రామాలలో ఆంజనేయ స్వామివారిని ముత్యాల పల్లకిలో ఊరేగించారు. ఆలయంలో స్వామివారికి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. స్వామి వారి ఉత్సవ విగ్రహాన్ని ముత్యాల పల్లకిలో అధిష్టించి గ్రామంలో పురవీధులలో మేళ తాళాలతో ఊరేగించారు. ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి ఆలయంలో ప్రత్యేక ప్రజలు నిర్వహించి పల్ల కోత్సవంలో పాల్గొన్నారు. జెడ్ పిటిసి మహేష్ ,మాధవరెడ్డి రామకృష్ణారెడ్డి, జయరాం రెడ్డి, మంజునాథ్ రెడ్డి, మల్లారెడ్డి, చాకలి శ్రీనివాసులు,, కిష్టప్ప, రవి, ఎర్ర స్వామి, రుద్ర రెడ్డి, గోపాల్, గోవింద రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్మస్‌ను సంతోషంగా జరుపుకోవాలి

## - సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** పవిత్రమైన క్రీస్మస్ ను సంతోషంగా జరుపుకోవాలని, మానవత్వమే మతం కావాలని, లౌకిక భారతదేశంలోని



అన్నీ కులాలు, మతాలు ఒక్కటేనని సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్ పేర్కొన్నారు. క్రీస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని మండలం, పంచాయితీలోని ప్రజలకు, క్రైస్తవలకు ఆదివారం క్రీస్టస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఏసుక్రీస్తు జననానికి గుర్తుగా జరుపుకునే పండుగే క్రిస్మస్ పరిందినమన్నాడు. క్రిస్టుస్ పర్వదినం నేపథ్యంలో నమ్మిక గొన్న వారి ఇంట సుఖశాంతులు వెల్లివిరియాలని వారు పేర్కోన్నారు. ఏమతమైనా విశ్వశాంతినే కోరుతుందన్నారు. అదే విధంగా శాంతియుత సహజీవ నమే క్రీస్మస్ సందేశం కాగా, సకల జనులు సంయమనం తో కలిసి మెలిసి ఉండాలన్నదే క్రీస్తు బోధనలన్ని ఆచరణీయమని క్రీస్మస్ పండుగాను సంతోషమంగా జరుపుకోవాలని వారు కోరారు.



# లెక్కల మాస్టరుగా మారి...

## పదవ తరగతి విద్యార్థులకు పాఠాలు చెప్పి

### - విద్యార్థులతో మమేకమైన సాంఘిక శాఖ జెడి మధుసూదన్‌రావు

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు దగ్గర పడుతుండటంతో అనంతపురము జిల్లా సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లోని విద్యార్థిని,విద్యార్థులు మెరుగైన ఉత్తీర్ణత సాధించడమే లక్ష్యంగా, వారిలో ఉత్సాహాన్ని నింపడం కోసం ఆ శాఖ జెడి మధుసూదన్‌రావు స్వయంగా లెక్కల మాస్టరుగా మారి .... పదవ తరగతి విద్యార్థులకు పాఠాలు చెప్పారు. ఆదివారం నగరంలోని నెం. 4 సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహంలో దాదాపు నాలుగు వసతి గృహాల్లోని దాదాపు 80 మంది విద్యార్థిని, విద్యార్థులకు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు జెడి మధుసూదన్‌రావు గణితశాస్త్రం పై ప్రత్యేక తరగతి తీసుకుని లెక్కలు సులువుగా అర్థమయ్యేలా రీతిలో బోధించారు. పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలంటే ఎలా సన్నద్ధం కావాలి.... పరీక్షలు ఎలా రాయాలి అనే అంశాలపై విద్యార్థులకు నిశితంగా వివరించారు. జెడి మధుసూదన్‌రావుతో బోధన తీరుపై విద్యార్థులు ఎంతో ఆసక్తి చూపారు. అనంతరం ఆయన విద్యార్థులుతో కలసి అక్కడే మధ్యాహ్న భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో అనంతపురము ఏఎస్‌డబ్ల్యూవో దామోదర్‌రెడ్డి, వార్డెన్లు లక్ష్మినారాయణ, శారద, నాగార్జునరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## షిరిడీ సాయిబాబా సేవా సంఘం డైరీ ఆవిష్కరణ



**అనంతపురము బ్యూరో మేజర్ న్యూస్ :** వేమన టెలిఫోన్ భవన్ శిరిడి సేవా సంఘం ఆధ్వర్యంలో ఆదివారం శిరిడీ సాయిబాబా మందిరం కమిటీ ఆధ్వర్యంలో బాబా డైరీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మందిరం కమిటీ అధ్యక్షులు వి.జయచంద్ర చౌదరి మాట్లాడుతూ ప్రతి యేటా మాదిరే ఈ యేడాది బాబా మందిరం డైరీని ఆవిష్కరించి, భక్తులకు అందజేస్తున్నామన్నారు. ఈ డైరీలో నిత్యం బాబాకు చేసే పూజలు, కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే సామాజిక సేవల కార్యక్రమాల వివరాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో మందిరం కార్యవర్గం నాగానందం, వెంకటనారాయణ, పసుపులేటి కృష్ణమూర్తి, పి రవి ప్రకాష్, జి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

### - రాతిదూలం పోటీలను ప్రారంభించిన ఆలూరు

**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ :** యల్లనూరు మండలం చిలుమకూరు గ్రామంలో వెలసిన ఆంజనేయస్వామి జయంతి ఉత్సవాల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబ శివారెడ్డి శ్రీ ఆంజనేయస్వామిని, అమ్మవారిని దర్శించుకున్నారు. అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రసాదాలు అందజేశారు. అనంతరం సాంబశివారెడ్డి రాతి దూలం లాగుడు పోటీలను ప్రారంభించారు. ఉదయం నుంచి స్వామివారికి అర్చనలు హెూమాలు అభిషేకాలను ప్రధాన అర్చకుడు బాలాజీ స్వామీతో పాటు వేద పండితుల మంత్రోచ్ఛారణ నడుమ పూజలు కార్యక్రమాలను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. హాజరైన భక్తులకు అన్నదానం చేశారు. ప్రతిభ చూపిన వృషభలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి, వైఎస్సార్సీపీ గ్రామ నాయకులు, గ్రామ పెద్దలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### 'ఆడుదాం ఆంధ్రా' విజయవంతం కోసం

# అనంతలో భారీ ర్యాలీ



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :**

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా పెద్దఎత్తున వినూత్న రీతిలో నిర్వహిస్తున్న 'ఆడుదాం ఆంధ్రా' క్రీడా పోటీలకు వినూత్న రీతిలో ప్రచారం కల్పించేందుకు అనంతపురం నగరంలో క్రీడా సంబరాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. నగరంలోని సప్తగిరి సర్కిల్ నుండి క్లాక్ టవర్ వరకు వైయస్సార్సీపి యువజన, విద్యార్థి విభాగాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి వైసీపీ యువజన విభాగం జోనల్ ఇంచార్జ్ ప్రణయ్ రెడ్డి, వైసీపీ జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, జడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మ, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు ఉమ్మడి మదన్మోహన్ రెడ్డి, విద్యార్థి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు నరేందర్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. ముందుగా వందలాది మంది క్రీడాకారులు, వైస్సార్సీపీ అభిమానులు జై జగన్, జై ప్రణయ్ రెడ్డి అంటూ నినాదాలతో నగరంలో హెూరెత్తించారు. ప్రణయ్ రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 26 నుంచి గ్రామ పంచాయతీ స్థాయిలో ఆడుదాం ఆంధ్ర క్రీడలు ప్రారంభమవుతాయని చెప్పారు. ఐదు క్రీడాంశాల్లో గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు పోటీలు జరుగుతాయని వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా మట్టిలో మాణిక్యాల ప్రతిభను వెలికి తీసి అంతర్జాతీయ స్థాయిలో క్రీడాకారులను నిలబెట్టాలన్నది రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమన్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం, ఉరవకొండకు చెందిన యువజన విభాగం,వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

### రైతుల సమస్యలపై

# ఉద్యమించడానికి ముందుకురండి



**రాయదుర్గం, మేజర్‌న్యూస్ :** రైతుల సమస్యల పరిష్కారం కోసం పార్టీలకతీతంగా ముందుకు రావాలని సామాజిక కార్యకర్త,న్యాయవాది ప్రతాప్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం స్థానిక అర్ అండ్‌బి అతిథి గృహంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో గౌని ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ శనివారం జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా ప్రజాప్రతినిధులు గానీ, అధికారులు గానీ, మేధావులు గానీ, ప్రభుత్వ మరియు ప్రైవేటు పాటశాలల్లో గానీ, ఇతర సామాజిక కార్యకర్తలు గానీ దీని గురించి కనీసం చర్చ కూడా చేయని దయనీయ పరిస్థితి చాలా దారుణం అని సామాజిక కార్యకర్త, న్యాయవాది గౌని ప్రతాప్ రెడ్డి పేర్కొన్నారు.

రాయదుర్గం నియోజకవర్గంలో 2,81,673 ఎకరాల సాగు భూమి వుండగా ఇందులో అధికారిక లెక్కల ప్రకారం 31,888 ఎకరాలకు మాత్రమే హెచ్.ఎల్.సి. బి.టి. ప్రాజెక్ట్ మరియు చెరువులు కింద సాగు నీరు అందుతుండగా, సుమారు 50 వేల ఎకరాలు బోరుబావుల ద్వారా సాగవుతోంది. అత్యధిక శాతం దాదాపు 2 లక్షల ఎకరాలు వర్షాధారం పైనే ఆధారపడి వుంది. దాదాపు 75 శాతం సాగు భూమి వర్షాధారం పైనే ఆధారపడి ఉండటంతో రైతులు పంటలు పండించుకోలేక తీవ్ర అప్పులపాలవుతున్నారు. రాయదుర్గం నియోజకవర్గంలోని బి.టి. ప్రాజెక్ట్ కు మరియు రాయదుర్గం, గుమ్మఘట్ట మండలాల పరిధిలోని రైతులకు సాగునీటిని అందించేందుకు జీడిపల్లి రిజర్వాయరు నుండి సాగు నీటిని తెస్తామని గత పదేళ్ళుగా పాలకులు చెబుతున్నప్పటికీ ఆచరణలో నేటికి అమలు కాని పరిస్థితి వుంది. ప్రధానంగా రైతులలో ఐక్యత లేకపోవడం వల్ల ఈ దుస్థితి వుంది.

అదేవిధంగా ఉంతకల్లు రిజర్వాయర్ ఏర్పాటు చేయడం ద్వారా డి హిరేహాళ్ మండలం, రాయదుర్గం మండలం లోని పలు గ్రామాలకు, బొమ్మనహాళ్ మండలం లోని పలు గ్రామాలకు సాగునీటిని అందించడానికి అవకాశం వుంది. ఈ రెండు ప్రధాన సాగు నీటి పథకాల ద్వారా దాదాపు లక్ష ఎకరాలకు పైగానే సాగు నీటిని అందించడానికి అవకాశం వుంది. అదే విధంగా రాయదుర్గం నియోజకవర్గం లో ప్రధానంగా వేరుశెనగ, వరి, పత్తి, పప్పుశనగ పంటలు పండిస్తుండగా వాటికి సరైన మార్కెట్ సౌకర్యం లేక రైతులు దళారుల బారిన పడి తీవ్రంగా నష్టపోతున్నారు. కాబట్టి ప్రధాన పంటలకు స్థానిక మార్కెట్ యార్డు లోనే క్రయ విక్రయాలకు అవసరమైన ఏర్పాట్లను ప్రభుత్వం చేయాల్సిన ఆవశ్యకత వుంది. ఈ నేపథ్యంలో రైతుల సమస్యల పరిష్కార మార్గం కోసం రైతులతో కలిసి త్వరలో నియోజకవర్గం లోని అన్ని గ్రామాలను పర్యటించి విస్తృతంగా చర్చించడం జరుగుతుంది. అనంతరం సమస్యలపై ఉద్యమించడానికి, గ్రామ, మండల, నియోజకవర్గ కమిటి లను ఏర్పాటు చేయడానికి రైతులు అందరు కూడా పార్టీలకు అతీతంగా ముందుకు వచ్చి సలహాలు, సూచనలు చేయవలసినదిగా ప్రతాప్ రెడ్డి కోరారు.

# రక్తమోడుతున్న రహదారులు











రోడ్డు ప్రమాదాల దృశ్యాలు (ఫైల్ ఫోటోలు)

మొదటి పేజీ తరువాయి

అతివేగమే ఈ ప్రమాదానికి ప్రధాన కారణమని స్థానికులు పోలీసులు నిర్ధారించారు. అర్ధరాత్రి సమయంలో ట్రాక్టర్ జాతీయ రహదారిపై వెళ్తుండగా వెనుక నుంచి వేగంగా వచ్చిన వోల్వో బస్సు ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదంలో నలుగురు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందిన హృదయ విధారకమైన సంఘటన అందరిని కంటతడి పెట్టించింది. జిల్లా వ్యాప్తంగా ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదాలు పెద్ద ఎత్తున సంభవిస్తున్నాయని దీంతో జాతీయ రహదారిపై వెళ్లేందుకు ప్రయాణికులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని భయం గుప్పెట్లో తమ ప్రయాణాలను సాగిస్తున్నారు. రోడ్డు ప్రమాదాలు తరచూ సంభవిస్తున్న ప్రమాద కంటి కొరకు సంబంధించిన ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పై ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

### మేల్కొని అధికారులు

జిల్లా వ్యాప్తంగా వారం రోజుల పరిధిలోనే ఏడు మంది భారీ ఘోర రోడ్డు ప్రమాదంలో తమ ప్రాణాలను పోగొట్టుకున్నారు. వీటితోపాటు రోజు జిల్లా వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్న సంఘటనలు మనం చూస్తున్నాం. ఇంత జరుగుతున్న కనీసం అధికారులు వాటి నివారణకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పై ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. జాతీయ రహదారిపై ప్రమాద కంటి కలను ఏర్పాటు చేయడం ప్రమాదాలు చోటు చేసుకుంటున్న బ్లాక్ స్పాట్లను గుర్తించి వాటి ప్రాంతాలలో ప్రమాద సూచికలను ఏర్పాటు చేయడం అధికారుల కనీస బాధ్యత వాటిని విస్మరించడంతో ఇలాంటి సంఘటనలు పునరావృతం అవుతున్నాయని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. వీటికి సంబంధించి అధికారులు తగిన చొరవ చూపి ప్రమాదాలు జరగకుండా నివారించేందుకు తగిన చొరవ చూపాలని కోరుతున్నారు.

# కమ్ముకుంటున్న మంచు దుప్పటి



అమడగూరు, మేజర్ న్యూస్: మండలంలో ఉష్ణోగ్ర తలు రోజు రోజుకు పడిపోవడంతో వృద్ధులు, చిన్నారులు దట్టమైన మంచు కారణంగా తీవ్ర ఇబ్బం దులు పడుతున్నారు. ఆదివారం మండలంలో దట్టమైన మంచు కురవడంతో అటు వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొ న్నారు. మంచు 10 గంటలైనా మంచు కురవడంతో ప్రజానీకం ఇబ్బందులు ఎదుర్కొ న్నారు. ఈ సందర్భంగా ఆటో కార్మికులు, మాట్లాడుతూ మండలంలో విపరీతంగా మంచు కురవడంతో ఆటోలు రోడ్డుపైకి రావాలన్నా మంచు కారణంగా చాలా ఇబ్బందులు ఎదుర్కొ న్నామని వాపో యారు. ఇదిలా ఉంటే అత్యవసరంగా ప్రయా ణించాల్సిన రోగులు మంచు కారణంగా ఆసుపత్రికి వెళ్లాలన్న మంచు కారణంగా మరిన్ని వ్యాధులు వస్తున్నాయని రోగులు తమ ఆవేదన వ్యక్తం చేశారు. ఏదేమైనా మండలంలో ఎప్పుడు లేని విధంగా ఉష్ణోగ్రతలు పడిపో వడంతో వృద్ధులు, చిన్నారులు, రోగగ్ర స్తులు బయటికి రావా లంటే జంకుతున్నారు.

## క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే



కదిరి, మేజర్ న్యూస్ : క్రిస్మస్ పర్వదినం సంద ర్భంగా కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పి వి సిద్ధారెడ్డి క్రైస్తవులందరికీ శుభా కాంక్షలు తెలిపారు. కరుణ, ప్రేమ, క్షమ, సహనం, దాతృత్వం, త్యాగం.. ఇవన్నీ తన జీవితం ద్వారా మానవాళికి క్రీస్తు అందించిన మహోన్నత సందేశా లని ఎమ్మెల్యే పేర్కొ న్నారు. దుర్మార్గం నుంచి సన్మార్గానికి, అమానుషత్వం నుంచి మానవత్వానికి, చెడు నుంచి మంచికి, దురా శ నుంచి దాతృత్వం, త్యాగాలకు జీసస్ బాటలు వేశారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కదిరి నియోజకవర్గ ప్రజలందరికీ మంచి జరిగేలా ఎల్లప్పుడూ ఆ కరుణామయుని ఆశీస్సులు, దీవెనలు లభించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.

## క్రిస్మస్, నూతన సంవత్సర శుభాకాంక్షలు

**– తెదేపా ఇన్‌చార్జ్ కందికుంట వెంకటప్రసాద్**



కదిరి, మేజర్‌న్యూస్ : కదిరి నియోజకవర్గ ప్రజలందరికీ, క్రిస్టియన్‌లకు క్రిస్మస్, నూతన సంవత్సర శుభాకాంక్షలను ఆదివారం కదిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ కందికుంట వెంకటప్రసాద్‌శుభాకాంక్షలు తెలియజేశారు. క్రిస్మస్ సందర్భంగా ప్రతి ఒక్కరూ ఆ మహానుభావుడు ఏసుప్రభు బోధించిన తత్వాన్ని అలవర్చుకోవాలని కోరారు. ముందస్తుగా ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు.

## హనుమాన్ జయంతి వేడుకలు



రొళ్ల, మేజర్ న్యూస్ : రొళ్ల మండలం లోని రొళ్ల, అవినకుంట, అగ్రహారం తదితర ఆంజినేయ స్వామి వెలసిన గ్రామాల్లో ఆదివారం హనుమాన్ జయంతి వేడుకలను ఆలయంలో ఘనంగా నిర్వహించారు. ఆలయం అర్చకులు వేకువనే స్వామి వారి మూల విరాట్‌లకు ప్రత్యేక అలంకరణ, సుప్రబాత సేవ, మహా సంకల్పం, అభిషేకం, మహా మంగళరతి, మంత్ర పుష్పము, తీర్థ ప్రసాదం వితరణ, పూర్ణహుతి తదితర పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. జయంతి వేడుకల్లో పాల్గొన్న భక్తులు ప్రత్యేక పూజలు చేయించి మొక్కులు తీర్చుకున్నారు.పూజలో పాల్గొన్న భక్తులకు పెద్ద ఎత్తున అన్న దానం ఏర్పాటు చేశారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

లేపాక్షి మేజర్ న్యూస్: మండల పరిధిలోని కంచిసముద్రం గ్రామపంచాయతీ మద్దిపి గ్రామంలో వెలసిన అంజినేయస్వామి దేవాలయం లో ఆదివారం నాడు హనుమాన్ జయంతి ఉత్సవాల భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు దేశం నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు లడ్డు పాకెట్లు అందజేయ డం జరి గింది. ఈ కార్యక్రమంలో ప్రభాకర్ రెడ్డి, నాగలింగారెడ్డి, సదశి వారెడ్డి, అదిమూర్తి, బయనన్నపల్లి రవి,మద్దిపి అంజి,రామూర్తి, బంక్ అంజి, రమేష్,గిరి, గ్రామస్థుల పాల్గొన్నారు.



# జగనన్న చేసిన సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్దాం : ఎమ్మెల్యే



**కదిరి, మేజర్ న్యూస్ :** కదిరి నియోజకవర్గ సోషల్ మీడియా సోద రులతో ఆదివారం పట్ట ణంలోని ఆర్అండ్ బి బంగ్లాలో ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దా రెడ్డి ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తన సుదీర్ఘ పాదయాత్రలో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అధికారంలోకి వచ్చాక చెప్పినట్టుగా హామీలను కూడా అమలు పరిచిన ప్రతి ఒక్క కార్యక్రమాన్ని సోషల్ మీడియా ద్వారా ప్రజల్లోకి విరివిగా తీసుకెళ్లాలని తెలిపారు. ఎన్నికల సమయం ఆసన్నమవుతున్న వేల కాబట్టి జగనన్న చేసిన ప్రతి అంశాన్ని ప్రతి కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు సోషల్ మీడియా సోదరులు చాలా చురుగ్గా పనిచే యాలని తెలిపారు. ఎదుటి పార్టీలు పన్ను తున్న వ్యూహాలకు దీటుగా ఇప్పి కొట్టేం దుకు సిద్ధంగా ఉండాలన్నారు. ప్రభు త్వం వచ్చిన తర్వాత మండల స్థాయిలో గ్రామ స్థాయిలో మీ పరిధిలో ఎటువంటి అభివృద్ధి జరిగిందో ఇప్పటివరకు ప్రతి అంశాన్ని కూడా సోషల్ మీడియా ద్వారా ఎత్తిచూపా లన్నారు. ప్రతి మండలంలో కూడా దాదాపు 20 నుండి 30 గ్రామాలకు అద్భుతమైన రహదారులు నిర్మించామని, ప్రతి సచివా లయం పరిధిలో గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వెల్నెస్ సెంటర్‌లను నిర్మించుకున్నాం, అంతేకాకుండా నియోజకవర్గ వ్యాప్తంగా గల ప్రతి చెరువుకు కూడా గత 30 సంవత్స రాలు ఎన్నడూ నిండనటు వంటి చెరువులకు హంద్రీనీవా ద్వారా నీటిని నింపినట్లు తెలిపారు. ముఖ్యంగా ప్రతి సచివాలయం పరిదిలో మన ప్రభు త్వం వచ్చిన తర్వాత చేసిన సంక్షేమ కార్యక్రమాల జాబితాను డిస్ప్లే బోర్డు రూపంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దీనిపై ఎక్కువ ఫోకస్ చేసి ప్రజలకు తెలిసే విధంగా ఏ సంక్షేమ పథకం ద్వారా ఆ సచివాల యంలో ఎంత లబ్ధి చేకూరినదో గ్రామీణ స్థాయి వరకు తీసుకెళ్లాలన్నారు. అనంతరం సోషల్ మీడి యా సోదరులకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గుర్తింపు కార్డులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్య సాయి జిల్లా ఐ- ప్యాక్ సోషల్ మీడియా ఇం చార్జ్, శ్రీ సత్యసాయి జిల్లా సోషల్ మీడియా కోకన్వీ నర్, నియోజకవర్గ కన్వీనర్, కోకన్వీ నర్ లు, మండలం కన్వీనర్లు, కోకన్వీనర్ లు పాల్గొన్నారు.

# శ్రీధర్‌రెడ్డికి తప్ప ఎవరికి టికెట్ ఇచ్చినా కలిసి పని చేస్తాం



**పుట్టపర్తి మేజర్ న్యూస్:** పుట్టపర్తి శాసనసభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి కి తప్ప ఎవరికి టికెట్ ఇచ్చినా కలిసి పని చేస్తామని వైకాపా నాయకులు పేర్కొన్నారు. రానున్న శాసనసభ ఎన్నికలలో పుట్టపర్తి నియోజకవర్గం నుంచి ప్రస్తుత ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డికి టికెట్ ఇవ్వరాదని, అధిష్టానం శ్రీధర్ రెడ్డికి టికెట్ ఇస్తే ఖచ్చితంగా ఓడిస్తామని ఆ పార్టీ నాయకులు పేర్కొన్నారు. ఆదివారం బుక్కపట్నం మండలంలోని పాముదుర్తి గ్రామంలో మాజీ ఎమ్మెల్యే రవీంద్రారెడ్డి ఇంటిలో పలువురు వైకాపా నాయకులు సమావేశం అయ్యారు. రవీంద్రారెడ్డి కుమారుడు ఇంద్రజిత్ రెడ్డి ఆధ్వర్యంలో వైకాపా సీఈసీ సభ్యులు కొత్తకోట సోమశేఖర్ రెడ్డి, మాజీ ఎంపీపీ నరేంద్ర రెడ్డి లు సమావేశమై భవిష్యత్తు రాజకీయంపై చర్చించారు. రానున్న ఎన్నికలలో పుట్టపర్తి నియోజకవర్గం నుంచి అందరికీ ఆమోదమైన అభ్యర్థిని నిలబెట్టాలని, ప్రస్తుతం ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డికి టికెట్ ఇవ్వరాదని, ఒకవేళ శ్రీధర్ రెడ్డికి తిరిగి టికెట్ ఇస్తే అందరూ కలిసి ఓడించి తీరుతామన్నారు. ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి పై ప్రజలలో తీవ్ర వ్యతిరేకత ఉందని, నియోజకవర్గంలోని గ్రామాలలో ఎమ్మెల్యే ద్వారా ఎటువంటి అభివృద్ధి జరగలేదని, గ్రామీణ ప్రాంత నాయకులను కార్యకర్తలను పూర్తిగా పట్టించుకోలేదని, ఎమ్మెల్యే నియోజకవర్గానికి చుట్టపు చూపుగా వస్తూ అప్పుడప్పుడు ప్రజలలో తిరుగుతుంటాడనే చర్చ జరుగుతోందని వారు పేర్కొన్నారు. కొద్ది రోజులలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని కలిసి పుట్టపర్తి నియోజకవర్గం అభ్యర్థి ఎంపిక విషయంపై చర్చిస్తామని, నూతన వ్యక్తికి టికెట్ ఇస్తే అందరూ కలిసి పనిచేసే వైకాపా అభ్యర్థిని గెలిపించుకుంటామని ఇంద్రజిత్తు రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం పాముదుర్తి లో జరిగిన వైకాపా నేతల సమావేశం చర్చనీయాంశం అయింది.

## డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేయండి..

**– ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణకు ఏఐఎస్ఎఫ్ వినతి..**

లేపాక్షి మేజర్ న్యూస్: హిందూపురం నియోజకవర్గంలోని హిందూపురం, లేపాక్షి, చిలమత్తూరు మండలాల్లో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు ఏర్పాటు కు కృషి చేయాలని లేపాక్షి లోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో శనివారం రాత్రి ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ కు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ హిందూపురం, లేపాక్షి ,చిలమత్తూరు లో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేయాలని కోరారు. నియోజకవర్గంలో ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలలో వేల రూపాయలు ఫీజులు విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర నుండి లాక్కుంటున్నారన్నారు. ఇప్పటికైనా బడుగు బలహీన వర్గాల విద్యార్థులు చదువుకోవడానికి అనేక ఇబ్బందులు పడుతున్నారని,ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని హిందూపురం,లేపాక్షి,చిలమత్తూరు లో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలను ఏర్పాటు చేయాలని తెలియజేశారు. దీనిపై స్పందించిన బాలకృష్ణ ఎన్నికల అనంతరం తప్పకుండా డిగ్రీ కళాశాల నిర్మిస్తామని హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి పవన్, మండల అధ్యక్షులు ఉదయ్ కుమార్, నాయకులు లోకేష్, ఉమేష్, వసంతకుమార్ తదితరులు పాల్గొన్నారు..



**రాజకీయ పార్టీలు ప్రాధాన్యత ఇవ్వకపోతే**

## సొంతంగా ఎన్నికలకు.. : బీసీ నాయకులు

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : రానున్న శాసనసభ ఎన్నికలలో జనాభా ఆధారంగా అన్ని రాజ కీయ పార్టీలు బీసీలకు ప్రాధాన్యత ఇవ్వాలని, ఉదాసీనతతో ప్రవర్తిం స్తే సొంతంగా ఎన్నికల బరిలో నిలుస్తామని రాయలసీమ బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు కొట్టాల శ్రీరాములు, గౌరవాధ్యక్షులు సామ కోటి ఆదినారాయణ హెచ్చరించారు. ఆదివారం కొట్టాలలో నిర్వహించిన బీసీల ఐక్యవేదిక కార్య క్రమంలో ఈ మేరకు వారు తెలిపారు. రాయలసీమలో బీసీ జనాభా ఆధారంగా రాజకీయ పార్టీలు తమ సామాజిక వర్గా లకు ప్రాధాన్యత ఇవ్వ టం లేదని, తమ వర్గాలను ఓటు బ్యాంకుగా మాత్రమే పరిగణిస్తున్నారన్నారు. రానున్న ఎన్నికలలో తమకు జనాభా ప్రాతిపదికన ప్రాధాన్యత ఇచ్చే పార్టీ కి అండగా నిలచి గెలిపిస్తామన్నారు. జనాభా తక్కువ ఉన్న కులాలే రాయలసీమ రాజకీయ రంగంలో చలామణి అవుతు న్నాయన్నారు. బీసీ లందరూ సామాజిక అధికార రంగాలలో ప్రాధాన్యత సాధించ డానికి ఐక్యంగా నిలవాలన్నారు. బీసీలలో ఎన్ని కులాలు ఉన్నా యో అన్ని కులాలకు తగు ప్రాధాన్యత ఇవ్వా లన్నారు. రిజర్వే షన్లను తమ అనుచర వర్గాలకు కొన్ని వర్గా లకే అందిస్తూ మిగిలిన వారికి ప్రాధాన్యత లేకుండా చేస్తున్నా రన్నారు. ఏ రాజకీయ పార్టీ తమ బీసీ వర్గాలకు తగు ప్రాధాన్యత కల్పించకపోతే రానున్న ఎన్నికలలో ఐక్యంగా ఎన్నికల బరిలో నిలుస్తామని హెచ్చరించారు.



# ప్రజలకు వైద్య సేవలు అందించడమే లక్ష్యం

**- శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయ అభివృద్ధి సంఘం**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పేద ప్రజలకు వైద్య సేవ అందించడమే మా లక్ష్యము అని శ్రీ చౌడేశ్వరి దేవాలయ అభివృద్ధి సంఘం గౌరవ అధ్యక్షులు, క్యాంపు చైర్మన్ - దాసరి వెంకటేశులు (చిట్టి) ఆలయ అధ్యక్షులు బంధనాదం రమణ, కార్యదర్శి సిరివెళ్ల రాధాకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని తొగట వీధిలో గల శ్రీ చౌడేశ్వరి దేవాలయ ఆవరణములో 94వ ఉచిత వైద్య చికిత్స శిబిరమును వారు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ శిబిరంలో నిష్ణాతులైన వైద్యులైన వివేకుళ్ల యప్ప, వెంకటేశ్వర్లు, సాయి స్వరూప్, సుబ్రహ్మణ్యం పూజారి, జైదీపునేత, అనిలా లచే రోగులకు వైద్య చికిత్సలను, ఆరోగ్య సలహాలను ఇవ్వడం జరిగిందన్నారు. నేటి శిబిరానికి దాతలుగా కీర్తిశేషులు బంధనాదం నారాయణస్వామి జ్ఞాపకార్థం వీరి ధర్మపత్ని లక్ష్మీదేవమ్మ, వీరి కుమారుడు బంధనాథం వెంకటరమణ అండ్ బ్రదర్స్ వారు వ్యవహరించడం పట్ల కృతజ్ఞతలను తెలియజేశారు. ఈ శిబిరంలో 225 మంది రోగులకు వైద్య చికిత్సలతో పాటు ఉచితంగా నెలకు సరిపడా మందులను కూడా దాతల చేతుల మీదుగా అందించడం జరిగిందని వారు తెలిపారు. ఇటువంటి శిబిరాలకు దాతలుగా ఎవరైనాను తమ దాతృత్వమును చాటుకునే అవకాశం ఉందని, సెల్ ఫోన్ నెంబర్ 9848145364 ద్వారా సంప్రదించి వచ్చునని తెలిపారు. ఇప్పటికే కొన్ని సంవత్సరాలుగా అనాథలు, వృద్ధులకు నెలకు ఒక్కొక్కరికి 200 రూపాయలు చొప్పున పెన్షన్ కూడా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సహాయ కార్యదర్శి బండి నాగరాజు, సభ్యులు కాచర్ల నారాయణస్వామి, బండి ఆంజనేయులు, మేకల శివయ్య, మామిళ్ళ అశ్వత్ నారాయణ, వాలంటీర్లుగా దేవానందు, గుద్దటి ఆదినారాయణ, బాల నరసింహులు, శ్రీమన్నారాయణ, సుశీలమ్మ, పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప చిత్రపటాన్ని ఊరేగించిన భక్తులు





**రామగిరి మేజర్ న్యూస్:** మండలంలో ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని రామగిరి మండల కేంద్రంలో అయ్యప్ప స్వామి చిత్రపటాన్ని ఊరేగించడం జరిగింది .ఈ కార్యక్రమం గ్రామంలోని పురవీధుల్లో స్వామివారి ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. మహిళలు దీప కాంతులతో ఊరేగింపు నిర్వహించారు. అయ్యప్ప స్వామి మాలధార స్వాములు భక్తిశ్రద్ధలతో స్వామియే శరణమయ్యప్ప అంటూ భజన కార్యక్రమాలను నిర్వహించారు. అయ్యప్పస్వామి పురవీధుల్లో ఊరేగింపుగా వస్తుంటే ప్రజలు స్వామివారిని దర్శించుకున్నారు. అలాగే భక్తులకు అయ్యప్ప మాల ధార స్వాములు తీర్థప్రసాదాలు అందజేశారు.

# వివాహానికి హాజరైన కుంటిమద్ది రంగయ్య



**రామగిరి మేజర్ న్యూస్ :** మండలంలో శ్రేయోభిలాషుల కుటుంబంలో జరిగిన శుభకార్యానికి ఆదివారం హిందూపురం పార్లమెంటరీ బీసీ సెల్ అధ్యక్షుడు కుంటిమద్ది రంగయ్య హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి అభినందనలు తెలియజేశాడు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# దేవస్థానానికి రూ.10 లక్షలు విరాళం



**చెన్నేకొత్తపల్లి మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో వెలిసిన అహోబిల లక్ష్మి నరసింహస్వామి వారి నూతన దేవాలయ నిర్మాణం కొరకు, చెన్నేకొత్తపల్లి గ్రామా నికి చెందిన, బెంగళూర్‌లో నివాసం ఉంటున్న కి.శే..కుళ్ళ నరసింహులు కుమారులు, సంతోష్, నరేష్, అహో బిల లక్ష్మి నరసింహస్వామి వారి గర్భ గుడి నిర్మాణానికి పది లక్షల రూపా యలు స్వామివారికి ప్రకటించడం జరిగింది.

# కమ్మవారిపల్లిలో వికసిత్ భారత్ సంకల్పయాత్ర

**-ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం ద్వారా గ్యాస్‌కనెక్షన్లులు పంపిణీ**



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల మండలం కమ్మవారి పల్లి గ్రామపంచాయతీలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం చేపట్టారు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు గురించి ప్రజలకు వివరించారు మనకు అమలవుతున్న సంక్షేమ పథకాలకు కేంద్ర ప్రభుత్వం ద్వారా 90 శాతం నిధులు మంజూరు చేస్తారని తెలిపారు. ఆయుష్మాన్ భారత్, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన, ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం, గర్భిణీలకు పౌష్టికాహారం, పారితోషికం, అంగనవాడిలలో చిన్నపిల్లలకు గర్భిణీలకు బాలింతలకు పౌష్టికాహారం, జల్ జీవన్ ప్రతి ఇంటికి నీటి కొళాయి, ఇలా ఎన్నో సంక్షేమ పథకాలు కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో అందుతున్నాయని వారు తెలిపారు అనంతరం వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం ద్వారా 6మంది లబ్ధిదారులకు ఉచిత గ్యాస్ కనెక్షన్లు అందజేశారు కమ్మవారి పల్లి పంచాయతీకి ఇప్పటివరకు ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం ద్వారా 130మందికి మహిళలకు అందజేశామని ఇంకా 30మంది కొత్తగా అప్లై చేసుకున్నారని అర్హత ఉన్న వారికి కూడా అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రఘునాథ్ గుప్త ఈఓఆర్‌డి సుధాకర్, సీనియర్ అసిస్టెంట్ నవీన్, ఆర్ డబ్ల్యూ ఏఈ ముజమిల్, మండల వ్యవసాయ శాఖ అధికారి మునికృష్ణ, ఏపిఏఎం.నారాయణ, చాపట్ల మని శివశంకర్ రెడ్డి, ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి గోరంట్ల బిజెపి మండలాధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ మేదర్ శ్రీనివాసులు, కాటేపల్లి నరేష్, జిల్లా కార్యదర్శి గంగాధర్, యువ మోర్చా అధ్యక్షుడు పుల తుకారాం, జిల్లా ఉపాధ్యక్షురాలు లక్ష్మి దేవమ్మ, మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు రామాంజనమ్మ, గ్యాస్ సిబ్బంది బాలు, మధు, ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు గంగంపల్లి ప్రజలు పాల్గొన్నారు.

# వికసిత్ భారత్ సంకల్పయాత్ర

**-కేంద్ర టెల్ కమ్యూనికేషన్ శాఖ మంత్రివర్యులు దేవ్‌సిన్హ్ చౌహాన్**

**చిలమత్తూరు, మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు మారుమూల ప్రాంతంలోని ప్రజలకు చేరవేయాలని, వికసిత్ భారత సంకల్ప యాత్ర కార్యక్రమం చేపట్టడం జరిగందని కేంద్ర టెల్ కమ్యూనికేషన్ శాఖ మంత్రివర్యులు దేవ్‌సిన్హ్ చౌహాన్. తెలిపారు. ఆదివారం చిలమత్తూరు గ్రామపంచాయతీ సచివాలయం-1 ఆవరణలో ఏర్పాటు చేసిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేశారు. సర్పంచ్ సంధ్య అధ్యక్షతన ఈ కార్యక్రమంలో పెనుగొండ సబ్ కలెక్టర్ భరత్, వ్యవసాయ శాఖ సలహా మండల చైర్మన్ ఏ రమణ రెడ్డి, వజ్ర భాస్కర్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సంధ్బంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా ప్రజలకు మరింత ప్రయోజనం చేకూరాలని వికసిత్ భారత సంకల్ప యాత్ర చేపట్టడం జరిగిందని తెలిపారు. 2047 నాటికి భారత దేశం అభివృద్ధి చెందిన దేశంగా ఉండాలని ప్రధానమంత్రి సంకల్పం అని ఆయన అన్నారు. దీనికోసం అన్ని స్థాయిల్లో అధికారులు సమన్వయంతో పనిచేసి దేశం ప్రగతి పథంలో ముందుకు తీసుకు వెళ్లాలని ఆయన సూచించారు. క్షేత్రస్థాయిలో అధికారులు పర్యటించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి పథకంలో లక్ష్యాలు, పురోగతిని ప్రజలకు వివరించాలన్నారు. మారుమూల ప్రాంతాల్లోని పేదలంతా లబ్ది పొందాలన్నారు. రైతులకు, మహిళలకు వృద్ధులకు, కూడా అనేక పథకాలను కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తుందని ఆయన తెలిపారు. ఈ పథకాలు అన్నింటినీ ప్రజలు వినియోగించుకొని అభివృద్ధి చెందాలని ఆయన సూచించారు.

జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మాట్లాడుతూ వికసిత్ భారత సంకల్ప యాత్ర ద్వారా కేంద్ర ప్రభుత్వ పథకాలు రాని వారిని గుర్తించి అందించడం జరుగుతుందని అన్నారు. కేంద్రప్రభుత్వ పథకాలు వివరించడం జరుగుతుందని అన్నారు. ఎవరైనా కేంద్ర ప్రభుత్వ పథకాలు పొందని వారు ఉంటే వారికి ప్రభుత్వ పథకాలు అందించడం జరుగుతుందని తెలిపారు. పలువురు మాట్లాడుతూ జిల్లా లో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర విస్తృతంగా జరుగుతుందని తెలిపారు. డిఆర్డిఏ వారి ఆధ్వర్యంలో 4కోట్ల రూపాయలు చెక్కును పంపిణీ చేశారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా గుర్తించబడిన లబ్ధిదారులకు పరికరాలు, చెక్కులను అందజేశారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో ప్రతిభ కనబరిచిన వారిని, క్రీడాకారులను సన్మానించారు. వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను వారు పరిశీలించారు. పాఠశాల విద్యార్థులు నృత్యం చేసి అలరించారు. ఈ కార్యక్రమంలోసర్పంచ్ సంధ్య, మేడుకుర్తి హరి, రమేష్ రెడ్డి, ఎంపీడీవో నరేష్ కృష్ణ తహశీల్దార్ నాగరాజు, జిల్లా అధికారులు డిపిఓ విజయ్ కుమార్, డిఆర్‌డిఏ పీడీ నరసయ్య, అర్ డబ్లీయూ ఎస్ ఈ రషీద్, నోడల్ ఆఫీసర్ శివారెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు. డిఐపిఆర్ఓ, ఏపీఓ, ఏపీ ఎం పంచాయతీ కార్యదర్శి మధుసూదన, జూనియర్ అసిస్టెంట్ మురళీ ధర్, ఐసీడీస్ సూపర్ వైజర్లు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.



## వ్యాసరచన పోటీల్లో

# విజేతలకు బహుమతులు పంపిణీ

**- శ్రీ సత్య సాయి జిల్లా సేవాసమితి నిర్వాహకులు**




**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పుట్టపర్తి సాయి బాబా 98వ జన్మదిన వేడుకల సందర్భంగా ఇటీవల వ్యాసర వ్యాసరచన పోటీలను జిల్లా వ్యాప్తంగా నిర్వహించారు. ఈ జిల్లా వ్యాప్తంగా ప్రతిభ చాటిన విద్యార్థుల యొక్క ఫలితాల జాబితాను వెలువడించారు. ఇందులో భాగంగా ఆదివారం పుట్టపర్తిలో ధర్మవరం సమితి ఆధ్వర్యంలో 57 పాఠశాలలు పాల్గొన్నాయి. ఇందులో బత్తలపల్లి విద్యా జ్యోతి స్కూలుకు చెందిన జి నవ్యశ్రీకి స్టేట్ వైడ్ బ్రాంచ్ మెడల్‌ప్రధానం చేశారు. జిల్లా వారిగా బహుమతి ప్రధానోత్సవం లో శ్రీ సత్య కృప డిగ్రీ కాలేజీకు చెందిన సాయి కీర్తి, ఇంగ్లీష్ లాంగ్వేజ్ లో రెండవ బహుమతి సాధించగా, జే అయిషా తెలుగు లాంగ్వేజ్ లో రెండవ బహుమతిని సాధించింది. తదుపరి బాలవికాస్ వ్యాసరచన పోటీల్లో ధర్మవరం మార్కెట్ వీధిలో ఉన్న ప్రణవసాయి స్కూల్ విద్యార్థులు పి. జాహ్నవి, ఎస్. ఐసా కౌసర్, డి.మీనాక్షి, డి. హర్షిత రెడ్డి కాగా, జీవన స్కూల్ నుండి ఎస్. వజ్ర సింధూరికా మొత్తము ఎనిమిది మంది విద్యార్థులు ప్రశంసా పత్రములు మరియు మెమొంటోలను కైవసం చేసుకోవడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని శ్రీ సత్య సాయి సేవా సమితి నిర్వాహకులు, తల్లిదండ్రులు, ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటిన ఆర్టీసీ కంట్రోలర్ ఉత్తన్న



కదిరి, మేజర్ న్యూస్ : గత కొన్ని నెలలుగా కదిరి ఆర్టీసీ బస్టాండు లో అనారోగ్యంతో బాధపడుతూ ఎండకు, వానకు ఇబ్బంది పడుతు ఆకలితో అలమటిస్తున్న ఒక వ్యక్తి ని ఆదివారం బస్టాండు నుండి ఆసుపత్రికి తన స్వంత ఖర్చుతో చేర్పించి, ఆర్టీసీ కంట్రోలర్ ఉత్తన్న వ్యక్తిని మానవ త్వాన్ని చాటుకొన్నారు. నడవ లేకుండా వుంటే, సొంతముగా వాకర్ తీయించారు. ఇతను గతములో పుట్టపర్తిలో ప్రశాంతి నిలయంలో వుండే వాడని, తనకు ఎవరూ లేరని, కదిరికి వచ్చినప్పుడు బస్టాండు ప్రాంతంలో పడటంతో గాయం కావడం జరి గింది. అనాథకు ఆరోగ్య సేవలందించి, అతనికి సహాయం చేసిన కంట్రోలర్ ఉత్త న్న సేవలను కదిరి డిపో మేనేజరు బి.మైనోద్దీన్, అసిస్టెంట్ మేనేజర్లు హరిమో హన్, హరిత, రామ క్రిష్ణ , అసోషియేషన్ నాయకులు బైరిశెట్టి, శంకరప్ప, గంగాద్రిలు అభినందనలు తెలిపారు.

## టిడిపి ఇన్చార్జ్ కందికుంట సమక్షంలో పలువురి చేరిక



కదిరి, మేజర్ న్యూస్ : కదిరి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ కందికుంట వెంకటప్రసాద్ పట్టణం లోని వారి నివాసంలో ఆదివారం తలుపుల మండల మాజీ కన్వీనర్ శంకర్ ఆధ్వర్యం లో వైసిపి నాయకులు పార్టీని తెలుగుదేశం కి చేరారు. పార్టీలోకి చేరిన వారిలో నూతనకాల్వ వైసీపీ మాజీ ఎంపీటీసీ మల్లి కార్జున నాయుడు, రామ్ మోహన్ నాయుడుని ఇతర నాయకులు ఉన్నారు. ఇంచార్జ్ కందికుంట వెంకట ప్రసాద్ కండువాలు కప్పి సాదరంగా పార్టీలో కి ఆహ్వా నించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విశ్వనాథ్ రెడ్డి,గౌడ సంఘం అధ్యక్షులు రమణ, ఉప సర్పంచ్ షైక్, బాబజాన్,క్లస్టర్ ఇంచార్జ్ నారాయణ రెడ్డి,యూనిట్ ఇంచార్జ్ సిద్ధమా నాయుడు, మండల రైతు సంఘం నాయకుడు నారాయణ స్వామి, లక్ష్మయ్య పాల్గొన్నారు.

## 27 నుంచి మున్సిపల్ కార్మికుల సమ్మె

### - ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు



కదిరి, మేజర్ న్యూస్ : మున్సిపల్ లో పని చేస్తున్న పారిశుధ్య, ఇంజనీరింగ్ విభాగ ఉద్యోగ ,కార్మికులను, డ్రైవర్లను, అండ్రగ్రౌండ్ డ్రైనేజి కార్మికులును సమస్యలు పరిష్క రానికై ఈ నెల 27 మున్సిపల్ కార్మికులు సమ్మెను జయప్రదం చేయాలని ఏఐటీ యూసీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు బైక్ ర్యాలీ నిర్వహిం చారు. ఆదివారం ఈ సందర్భంగా ఏఐటీ యూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజనే యులు మాట్లాడుతూ అవుట్ సోర్సింగ్ ఉద్యోగ కార్మికులను పర్మినెట్ చేసేంత వరకు ధరలక్కు నుగుంగా కనీస వేత నాలను 26 వేలు ఇవ్వాలని, పర్మినెంట్ కార్మికులకు పారిశుధ్య, ఇంజనీరింగ్ కార్మికుల జిపియఫ్ ఖాతాలు సాంకేతిక సమస్యలను ప్రభుత్వం వాయిదా వేయకుండా సత్వరం పరిష్కరించాలన్నారు. టైంస్కెల్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమానవేతనం ఇవ్వా లని తదితర డిమాండ్లకై మున్సిపల్ కార్మికులు సమ్మె నిర్వహిస్తున్నరన్నారు. ఈ కార్యక్రమంలో, గుండ్రల నాగరాజు, సూరి, రాజా, నారాయణ, కృష్ణప్రసాద్, శ్రీనివాసులు, హేమంత్ కుమార్, ఓబులేసు, లోకినాథ్, రాజా, గంగయ్య, నరసింహులు పాల్గొన్నారు.

## నూతన 2024 క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఆర్‌జే రత్నాకర్

పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ : పుట్టపర్తి నియోజకవర్గం పుట్టపర్తి మున్సిపల్ జిల్లా కేంద్రం గౌరవనీయులు అర్ జె రత్నాకర్ సార్ గారి నివాసం వద్ద వారి చేతుల మీదుగా నూతన 2024 క్యాలెండర్ నునూతన సంవత్సర సందర్భంగా నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించిన గౌరవనీయులు పెద్దలు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్నటువంటి మహోన్నతమైన వ్యక్తి శ్రీ సత్య సాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్ జె రత్నాకర్ సార్ గారు అనంతరం ఆయన మాట్లాడుతూ... కలియుగ ప్రత్యక్ష దైవం భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి అడుగుజాడల్లో సేవే మార్గం ప్రేమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్భయంగా సమాజానికి అందించాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, గోపాల్ నాయుడు, కేసాని ఆదినారాయణ, మైనార్టీ నాయకుల సయ్యద్ భాష, ఆరోవ ఇంచార్జ్ బేకరీ నాయుడు, శ్రీనివాసులు, పోతన్న, నారాయణప్ప, చంద్రశేఖర్, గోల్డ్ షాప్ కుమార్, పీట్ల రమణ పాల్గొన్నారు



## వైకాపాలో స్థానిక దళిత నేతలకే టికెట్ అవకాశం కల్పించండి



**మడకశిర మేజర్ న్యూస్ :** మడకశిర నియోజకవర్గంలో వైకాపా అభ్యర్థిత్వాన్ని స్థానికేతరులకు వద్దు... స్థానికులే ముద్దు... కావున తమకే అవకాశాలు కల్పించాలని కోరుతూ దళిత నేతలు ముకుమ్మడిగా పత్రికా సమావేశంలో అధిష్టానాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మడకశిర ప్రెస్ క్లబ్ లో స్థానిక దళిత నేతలు పాత్రికేయుడు బిహెచ్ రాయుడు, , గుడిబండ జడ్పిటిసి హిరేతుర్పి భూత రాజు, మాజీ ఎంపీపీ ఎల్కే నరసింహప్ప, , రిటైర్డ్ ఇంజనీర్ ఇరేగేపల్లి శివలింగప్ప , వట్టే తిమ్మనహళ్లి, ధనరాజు , తదితరులు పాల్గొని ఏకపక్షంగా స్థానికులకే అవకాశం కల్పించాలని మరోమారు ముక్తకంఠంతో అధిష్టానాన్ని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ స్థానికేతరుల వల్ల నియోజకవర్గ అభివృద్ధి జరగదని , ఇక్కడి ప్రజల ఆచార అలవాట్లకు , వ్యవహార శైలి , కుల మతాలకు అనుగుణంగా వ్యవహరించడానికి స్థానిక నేతలు అయితేనే అవకాశం ఉంటుంది తప్ప స్థానికేతర్లు వల్ల వీలు పడదని పేర్కొన్నారు. ఈ ప్రాంతంలోని ప్రజలతో మేము మమేకమై జీవించి స్థానికుడైన వ్యక్తికి టికెట్ ఇస్తే తప్పకుండా ఇక్కడ విజయం సాధించడానికి అవకాశాలు మెండుగా అవకాశాలు గా ఉంటాయని తెలియజేసారు. ఇప్పటికైనా ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి, దృష్టికి,మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, పార్టీ పరిశీలకుడా అశోక్ బాబు నియోజకవర్గ పరిస్థితిని అధిష్టానం దృష్టికి తీసుకెళ్లి స్థానిక నేతల్లో సేవా భావం కలిగిన వారికి టికెట్ ఇవ్వాలని వారు కోరారు.

## అడిగినంత ఇచ్చుకోప్పా... పాస్ బుక్ చేయించుకోప్పా?

**- మంత్రులు,ఉన్నతాధికారులు వచ్చినప్పుడు లక్షల ఖర్చు అవుతుంది**

**- ఆ ఖర్చును మేం జీతాల నుంచి భరించలేం కదా -రైతులతో తహసీల్దార్ వాదన**

**మడకశిర మేజర్ న్యూస్ :** అడిగింది ఇచ్చుకొప్పా ..పాస్ బుక్‌చేయించుకోప్పా ,ఉత్తిగనే పనులు అవుతాయా అంటూ ఏకంగా తాసిల్దార్ రైతుతో బేరాసాలు ఆడుతు 0డడం చూస్తే రెవెన్యూ శాఖ ఎంతగా అవినీతి ఊబిలో కూరుకో పోయిందో తేట తెల్లమవుతుంది. ఈతతంగం అంతా నియోజకవర్గ కేంద్రం మడకశిర తహసిల్దార్ కార్యాలయంలో చోటు చేసుకోవడం కాస్తా దుమారం రేపుతుంది . వివరాల్లోకి వెళితే మెళవాయికి చెందిన ఓ రైతు పాస్ పుస్తకం కోసం తాసిల్దార్ వద్దకు వచ్చి అడిగిన నేపథ్యంలో డబ్బులు ఇస్తే పనులు జరుగుతాయి అంటూ రైతుకు తేల్చి చెప్పడంతో రైతు అవాక్కై వ బిక్కు మొహం వేయడం వంతయింది. ఈ విషయంపై తాసిల్దార్ జోక్యంచేసు కుంటూ త్రైతాయుగంలోని రాముని కాలం నుండే లంచం అన్నది ఉందని వేదాంత ధోరణిలో ఆయన చెప్పుకొచ్చారు . మీ పనుల కోసం డబ్బు ఎందుకు తీసుకుంటున్నాం అంటే వివరిస్తూ మంత్రులు, రాష్ట్రస్థాయి అధికారుల పర్యటనలు చేసినప్పుడు లక్షలాది రూపా యలు వివిధ అవసరాల నిమిత్తం వెచ్చిం చాల్సిన పరిస్థితి ఉంటుందని పేర్కొనడం గమనార్హం. ఆ వ్యయాన్ని మేము జీతాల నుంచి వెచ్చించలేము కదా! వారికి పెట్టిన ఖర్చే మీ నుంచి రాబట్టుకొని పూడ్చు కొంటు న్నామే తప్ప .మాకు ఎలాంటి అవసరం ఉండదు అంటూ ఆయన ముక్తసరిగా చెప్పుకోరావడం విశేషం .తాను బదిలిపై వచ్చిన సమయం లో మంత్రి పర్యటన జరిగితే అందుకు లక్ష 75 వేల రూపాయలు ఖర్చుయిందని ,తాజాగా జవళి శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ వచ్చిన ప్పుడు వారికి ఆహార , ఇతరత్ర అవసరాలు సమకూర్చుడం కోసం హిందూపురం ,బెంగళూరు సుదూర ప్రాంతాల నుంచి తీసుకొచ్చామని వివరాలను సైతం ఆ రైతు వద్ద పాఠశాల లో పిల్లలు బడిపంతుల్లతో పాఠాలు అప్పజెప్పిన విధంగా ఒక్కొక్కటిగా వెల్లడిస్తూ లక్ష డెబ్బై వేల రూపాయలు ఖర్చు అయిందని వివరిస్తూనే తాను ఎందుకు లంచం తీసుకోవాలన్నది బలపరిచే విధంగా జరిగిన సంభాషణ వీడియో ఒకటి సోషియల్ మీడియాలో శనివారం రోజు హల్ చల్ చేసింది .వారికి వెచ్చించే ఖర్చు మాకు ఎవరు ఉన్నతాధికారులు ఇవ్వరు , మా జీతాల నుంచి వెచ్చించలేం, వీఆర్వోలు సైతం ఇంత ఖర్చులు భరించే పరిస్థితిలో లేరు కావున పనుల కోసం వచ్చే వారి వద్ద మేము అయిన కాడికి డబ్బు తీసుకోకపోతే ఈ డబ్బును ఎలా సమకూర్చగలం అంటూ వేదాంత ధోరణిలో పేర్కొనడం చూస్తే ... కొత్త పుంతలు తొక్కినట్ల అవుత న్నది అవినితి .ఇదే పరిపాటిగా మారితే అన్ని కార్యాలయంలోనూ పనులు కావాలంటే ప్రజలు , రైతులు పైకం ఇచ్చి ఒళ్ళు గుల్ల చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడు తుంది. ఓరకంగా ఈ అధికారుల ఆవేదన చూసినప్పుడు ఉన్నతాధికారుల తీరు వల్లనే మండల స్థాయి అధికారులు విధి లేని పరిస్థితుల్లో అవినీతి కి అలవాటు పడుతున్నట్లు గోచరిస్తున్నది. ఇలాగే ఉన్నతాధికారులు ,మంత్రుల పర్యటనలు ,ఖర్చులను మేపే విధంగా సాగితే ' అవినీతికి ఊతమిచ్చినట్లు ఉంటుందన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి .ఇప్పటికైనా జిల్లా స్థాయి అధికారులు కానీ రాష్ట్రస్థాయి అధికారులు కానీ ఆర్భాటాలు లేకుండా సాధారణంగా పర్యటనలు చేస్తూ అవినీతిని అంతం అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్న ఆవేదన మేధావి వర్గం వ్యక్తం చేస్తున్నారు . అంతేకాక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అవినీతి రహిత సమ సమాజం కోసం పరితపిస్తున్న ఆశయాన్ని గుర్తు ఎరిగి అయినా మంత్రులు అధికారుల



ఆర్భాటాల పర్యటనలకు స్వస్తి పలికి సాధారణ పర్యటనలు చేస్తే తప్ప ఆశయ సాధన సాధ్యం కాదన్న భావన పలువురు వ్యక్తం చేస్తున్నారు.

### తహసీల్దార్ సస్పెన్షన్..

శ్రీ సత్యసాయి పుట్టపర్తి జిల్లాలోని మడకశిర తహసిల్దార్ గా విధులు నిర్వహిస్తున్న ముర్షావలిని జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు ఆదివారం రాత్రి సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులను జారీ చేశారు. మడకశిర తహసిల్దార్ ముర్షావలి అవినీతికి పాల్పడిన వీడియోలు వైరల్ కావడంతో రైతుతో డబ్బులు వసూలు చేసి మండలానికి విచ్చేసే మంత్రులు ఉన్నత అధికారులకు తాము ఖర్చు చేస్తున్నామని వీడియో వైరల్ కావడంతో ఆయనపై జిల్లా కలెక్టర్ చర్యలకు పూనుకున్నారు. ఈ అంశం రాష్ట్రవ్యాప్తంగా హల్చల్ కావడంతో ఆయన పై చర్యలు తీసుకున్నారు.

## కొవ్వొత్తుల ర్యాలీ..



అమడగూరు, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి కార్యకర్తల సమస్యలు పరిష్క రించడంలో మొండి వైఖరికి నిరసనగా ఆదివారం మండలంలోని కొట్టువారి పల్లి, మహ మ్మదాబాద్, అమడగూరు, చిన్నగా నపల్లి సెక్టార్ పరిధి లోని గ్రామాల్లో అంగన్వాడి కార్యకర్తలు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి కార్యకర్తలు మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా మా న్యాయమైన సమస్యలు పరిష్క రిం చాలని వివిధ రూపా లలో ఆందోళన కార్య క్రమం చేపట్టిన ప్రభుత్వ మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని వారు విమర్శించారు. మా న్యాయమైన సమస్యలు పరిష్క రించేంతవరకు ఆందోళన చేపడతామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# కల్లూరులో పత్ర కులస్తుల భారీ ర్యాలీ..



**గార్లదిన్నె మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కల్లూరు గ్రామంలో ఆదివారం ఆంధ్రప్రదేశ్ పత్ర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సమావేశం నకు అనంతపురం పత్రకుల సంక్షేమ సంఘం సభ్యులు స్టేట్ కమిటీ సభ్యులు కల్లూరు పత్ర కులస్తులు భారీ ఎత్తున పాల్గొని అంబేద్కర్ విగ్రహం నుండి మంజునాథ కళ్యాణమండపం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అలాగే పెద్ద ఎత్తున సమావేశం చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కులగన న కార్యక్రమంలో ప్రతి ఒక్క పత్రా కులస్తులు పాల్గొని పత్రా అని నమోదు చేసుకోవాలని మీటింగ్ కు వచ్చిన సభ్యుల చేత ప్రమాణం చేపించడం జరిగింది. అలాగే అనంతపురం జిల్లా అధ్యక్షులు పత్రా లక్ష్మీనా రాయణ, ఉపాధ్యక్షులు చీమల శ్రీనివాసులు మాట్లాడు తూ.. సింగనమల నియోజక వర్గం మండల కమిటీ లను త్వరలోనే ఏర్పాటు చేసి దాని ద్వారా పత్రకుల అభివృద్ధికి తోడ్పడుతామని చెప్పడం జరిగింది. స్టేట్ ప్రధాన కార్యదర్శి తలుపుల శ్రీనివాస్ నాయుడు మాట్లాడుతూ ఎంబీసీ గ్రూపులో ఉన్న పత్రా కులానికి 100 యూనిట్లు ఉచిత కరెంటు బిల్లు ను ప్రతి ఒక్క పత్ర కులస్తులు ఉపయోగించు కోవాలని సూచిం చారు. ఉపాధ్యక్షులు రామాంజనే యులు ఆర్గనైజింగ్ సెక్రెటరీ మాట్లాడుతూ పత్రా కులస్తులకు చట్టసభల్లో అవకాశం కల్పించాలి నీకు అంటే రాష్ట్రంలో ఉన్న పత్రకులస్తులందరూ ఏకం కావాలి పిలుపునిచ్చారు రాష్ట్ర కమిటీ గౌరవ అధ్యక్షులు పెద్దపోతుల చిన్న ఆంజనేయులు పత్ర కులానికి సంబంధించిన 150 పేజీల సంక్షేమ సంఘం పేరుతో ఉన్న బుక్కును ఈ సభలో ఆవిష్కరించారు. బృందావన్ రామంజి, ఉప్పల పాటి రామకృష్ణ పెద్దపోతుల పవన్ రాష్ట్ర కమిటీ కమిటీలోకి తీసుకోవడం జరిగింది. సింగనమల నియోజకవర్గం అధ్యక్షుడిగా చీమల రామకృష్ణ ఎన్ను కోవడం జరిగింది. గార్లదిన్నె మండలం అధ్యక్షుడిగా పిల్లల శ్రీనివాసులు ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం లో బ్రహ్మంగారి మఠం అన్నదాన సత్రానికి కొంతమంది దాతలు లక్ష రూపాయలు వరకు విరాళా న్ని రాష్ట్ర కమిటీ కోశాధికారి సారే రామానాయుడు కి అందజేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న పత్రా కుల పెద్దలు డిష్ శేషు, పిల్లల రవి, పెద్ద పోతుల రమణ, సద్దల పుల్లన్న, పూజారి నాగరాజు, అంగజాల విశ్వనాథ్, బోరు శివ మొదలైన వారు ఈ ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు.


జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.

ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116


# పార్టీ జెండా ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే కందికుంట..

## – వచ్చే ఎన్నికల్లో చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేసుకుందామని పిలుపు

తనకల్లు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని గుంజువారిపల్లి ఎస్సీ కాలనీలో దేశాయి విదురశేఖర్ రెడ్డి, హరినాథ్ రెడ్డి, జయ చంద్రారెడ్డి, నాగేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో ఆదివారం ఆదివారం నిర్వహిస్తు న్న టిడిపి పార్టీ జెండా ఆవిష్క రణకు కదిరి నియో జకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ కంది కుంట వెంకటప్రసాద్ పాల్గొన్నారు. ముందు గా స్వర్గీయ నంద మూరి తారక రామా రావు చిత్రపటానికి పూలమాలేసి, పార్టీ జెండా ఆవిష్క రించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లా డుతూ ఇప్పుడున్న పరిస్థితులలో రాష్ట్ర అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీని ఆశీర్వదించాలని, వచ్చే ఎన్నికల్లో చంద్రబా బు నాయుడు ను ముఖ్యమంత్రిగా చేసుకుందామని పిలుపు నిచ్చారు. అనంతరం మండ్లిపల్లి నూతనంగా నిర్మిస్తున్న శ్రీ సీతా రామాంజనేయ స్వామి ఆలయ నిర్మా ణానికి 50 వేల రూపా యల విరాళాన్ని ప్రక టించారు. అంతేకాకుం డా ఆలయానికి అవసరమయ్యే గ్రానైట్ అంతటిని తానే సమ కూర్చుతానని తెలిపా రు. అడిగిన వెంటనే స్పందించి ఆలయ అభివృద్ధికి సహక రిస్తున్న కందికుంట వెంకటప్రసాద్ కి గ్రామ స్తులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి, మాజీ కన్వీనర్ శంకర్ నాయుడు, రాజారెడ్డి, తెలుగు యువత మండల అధ్యక్షుడు కావడి ప్రవీణ్ కుమార్, పీజీ మల్లికార్జున, అరటి కాయ రవి, నాగేం ద్రప్రసాద్, విధురు శేఖర్ రెడ్డి, హరినాథ్ రెడ్డి, జయ చంద్రారెడ్డి, జరిపిటి రవి, మహ బూబ్ బాషా, ఉత్తన్న నాయక్, శ్రీరాములు నాయక్, జయ కుమార్ నాయక్, నాగభూషణ నాయక్, పెద్దపల్లి హరినాయక్, ఎస్టీ సెల్ శంకర్ నాయక్, ఎస్సీ సెల్ చిన్నప్ప, బీసీ సెల్ మహేష్, తెలుగు మహిళా అధ్యక్షురాలు సరోజమ్మ, శోభారాణి, సోంపాలెం నాగభూ షణం, మైనార్టీ నాయ కులు దస్తగిరి, జియా ఉల్లా, జనసేన ఎంపీటీసీ అమర్ కార్తికేయ, ఆనంద్ రెడ్డి రజక సంఘం అధ్య క్షులు వేమనారాయణ వెంకటప్ప, వార్డు నెంబర్ దామోదర, పులి మహేష్, శంకర్ నాయుడు రమేష్ నరసింహులు సి. ఆర్. పల్లి నాగభూషణ, చెక్కవారిపల్లి కిష్టప్ప శ్రీనివాసులు, ఎస్సీ నాయకులు చంద్రప్ప, లక్ష్మన్న రమణ చిన్న కుల్లాయప్ప, లాలు సాబ్ రామచంద్ర, శీనప్ప నారాయ ణస్వామి, నాగరాజు, వెంకటేష్, వెంకటర మణ, మండ్లీ పల్లి గ్రామస్తులు రమణ, ఓబులేసు, చిన్న రమణ, రవీంద్ర, కదిరప్ప వీ. శ్రీనివా సులు, రమణప్ప, శ్రీరాములు, డి. నరసిం హులు, రమేష్, యు చిరంజీవి, బాబయ్య, లక్ష్మీనారాయణ, రామమోహన్ తది తరులు పాల్గొన్నారు.



# అయ్యప్ప స్వామి మండల పూజ



**మడకశిర మేజర్ న్యూస్ :** పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో భక్తి ప్రపత్తుల నడుమ మండల పూజా కార్యక్ర మాన్ని అయ్యప్ప భక్తులు ఘనంగా జరుపుకు న్నారు. 18 పడి మెట్లు ఏర్పాటు చేసి వివిధ రకాల పూలతో విశేషంగా అలం కరించి అయ్యప్పకు ప్రత్యేక అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. తదనంతరం చేపట్టిన అయ్యప్ప భక్తులు చేపట్టిన భజన కార్యక్రమం ఎంతగానో ఆకట్టుకుంది. అయ్యప్ప భక్తులతో పాటు పట్టణంలోని పుర ప్రముఖు లతో పాటు పలువురు పార్టీ నేతలు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, మాజీ ఎమ్మెల్యే ఈరన్న వేరు వేరుగా హజరు కాగా ఇతర నేతలు పాల్గొన్నారు. వేకువజాము నుండే పూజలు హెూమాది కార్యక్రమాలు నిర్వహించడం తోపాటు మూల విరాట్టుకు పంచామృత అభిషేకాలు ఉత్సవ విగ్రహాలకు నెయ్యఅభిషేకం ఘనంగా నిర్వహించా రు. మొదటిసారి దీక్ష తీసుకున్న కన్నె స్వాములకు జ్యోతి పూజ నిర్వహిం చడమే కాకుండా భజన అనంతరం పడిపూజ కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. మహా మంగళారతి అనంతరం స్వాములకు తీర్థప్రసా దాలు అందజేశారు. డాక్టర్ సతీష్ మండల పూజ సందర్భంగా నిత్యం అన్నదానం నిర్వహిం చడానికి కందిబేళ్ళను ఉచితంగా అందజేశారు. మరి కొద్ది మంది భక్తాదులు వివిధ వస్తువులను అందజేయడం మూలంగా నిర్విరామంగా అన్నదానం నిర్వహించడం జరిగింది.

# బీఎస్ఎన్ఎల్ కమ్యూనికేషన్ అడ్వైజర్‌గా డీఎల్



కదిరిటౌన్, మేజర్‌న్యూస్ : బీఎస్ఎన్ఎల్ భారత టెలికమ్యూనికేషన్ అడ్వైజర్ జిల్లా కమిటి సభ్యులుగా డీఎల్ ఆంజినేయులును నియమిం చబడ్డారు. ఆదివారం ఆయనను బీజేపీ నాయకులు పట్టణంలోని ఆర్అండ్‌బీ బంగ్లా నందు పూల మాలలు దుశ్శాలువలతో సన్మానించా రు. తాను బీజేపీ పార్టీలో చేస్తున్న సేవలను గుర్తించి తనకు నియమిం చడంపై పార్టీ పెద్దలకు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. తన నియామకానికి కృషి చేసిన బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సోమగుట్ట విష్ణువర్ధన్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు శేఖర్, మాజీ ఎమ్మెల్యే ఎంఎస్ పార్థసారథి, రొద్దం ఉత్తమరెడ్డి, కార్యవర్గ సభ్యులు తలుపుల గంగాధర్, గుడిసె దేవానంద్ బూదిలి సుదర్శన్ ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో ఓబీసీ మోర్చ అధ్యక్షుడు హసనాపురం చంటి, మేకల నాగార్జున, అశోక్, మైనుద్దీన్, ఇతర నాయకులు పాల్గొన్నారు.


విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
నార్పల, కూడేరు, యల్లనూరు,
విడపనకల్లు, పుట్లూరు


# టిడిపి,జనసేన ఘనవిజయం ఖాయం

## – సినీ నటుడు పృథ్వీరాజ్

**బుక్కపట్నం మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వచ్చే ఎన్నికల్లో టిడిపి జనసేన కూటమి ఘనవిజయం సాధిస్తుందని 135 ఎమ్మెల్యే 21 ఎంపీ సీట్లతో జయకేతనం ఎగరవేస్తారని సినీ నటుడు పృథ్వీ రాజ్ జోష్యం చెప్పారు. బుక్కపట్నం మండల కేంద్రంలో శ్రీకృష్ణదేవ రాయల కాంస్య విగ్రహావిష్కరణ కార్యక్రమానికి విచ్చేసిన ఆయన మీడియాతో మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం పై నిప్పులు చెరిగారు. విజయనగరం జిల్లా పోలిపల్లి లో జరిగిన సభ ప్రభుత్వం ప్రమాణ స్వీకార సభలా మారిందన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మాట్లాడిన ప్రతి మాట ప్రజలకు చేరువైందన్నారు. మంచి మాట్లాడి నా వైసిపి నాయకులు చెడుగా అర్థం చేసుకుంటున్నారని వారి నోర్లు ఫినాయిల్ వేసి కడిగిన కంపు పోదన్నారు. వై నాట్ 175 అని చెబుతున్న వైసీపీ నాయకులు ఇప్పుడు ఎందుకు మూగబోయా యన్నారు. నిజంగా అన్ని సీట్లు వచ్చే అవకాశం ఉంటే 92 స్థానాల్లో అభ్యర్థులను ఎందుకు మారుస్తున్నారన్నారు. మంత్రి రోజాకు అహం కారం ఎక్కువ అని ఎందుకు మాట్లాడావని నెత్తి నోరు మొత్తుకున్న రాష్ట్రంలోని మహిళా మంత్రులు గాని ఆమె సొంత జిల్లా ప్రజా ప్రతినిధులు కానీ ఆమెకు మద్దతుగా నిలవలేదన్నారు. అంబటి రాంబాబు వచ్చే ఎన్నికల్లో ఓడిపోతే జబర్దస్త్ షోలకు పనికి వస్తాదని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో ఎక్కడ నుంచి పోటీ చేసేందుకైనా తాను సిద్ధమేనన్నారు. ఏదేమైనా వచ్చే ఎన్నికల అనంతరం రాష్ట్రంలో టిడిపి జనసేన పాలనలో ప్రజలకు భద్రత సంక్షేమం అభివృద్ధి ఫలాలు అందనున్నాయని చెప్పారు.



## ఏపీ చేనేత కార్మిక సంఘం

# శ్రీ సత్యసాయి జిల్లా మహాసభను జయప్రదం చేయండి

**- ఏపీ చేనేత కార్మిక సంఘం కార్యదర్శి వెంకటనారాయణ**

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** శ్రీ సత్య సాయి జిల్లా సోమందేపల్లి లో జనవరి 17వ తేదీ ఉదయం 10:30 గంటలకు శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మండపంలో ఏపీ చేనేత కార్మిక సంఘం మొదటి మహాసభను నిర్వహిస్తున్నామని ఈ సభకు అధిక సంఖ్యలో చేనేతరు పాల్గొని జయప్రదం చేయాలని ఏపీ చేనేత కార్మిక సంఘం కార్యదర్శి వెంకటనారాయణ, అధ్యక్షులు వెంకటస్వామి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆదివారం కదిరి గేటు వద్ద గల నేతన్న విగ్రహం వద్ద మహాసభకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ సభకు సభాధ్యక్షులుగా వెంకటనారాయణ, ముఖ్య అతిథులుగా ఏపీ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జింకా చలపతి, సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్, ఏపీ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి పామిశెట్టి గోవిందు, సిపిఐ ధర్మవరం నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు, ఏపీ చేనేత కార్మిక సంఘం తాలూకా అధ్యక్షులు గుర్రం వెంకటస్వామి, సోమందేపల్లి సిపిఐ మండల కార్యదర్శి బాలస్వామి తదితరులు పాల్గొంటారని తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ 11రకాల రిజర్వేషన్ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని, చేనేత అడ్వైజర్ బోర్డును పునరుద్ధించాలని, ఎన్ఫోర్స్మెంట్ కార్యాలయమును ధర్మవరంలో ఏర్పాటు చేయాలని, చేనేతపై జిఎస్టి రద్దు చేయాలని, ఆత్మహత్య చేసుకున్న చేనేత కార్మికుల కుటుంబాలకు 5 లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలని, 45 సంవత్సరాలు నిండిన ప్రతి చేనేత కార్మికునికి పెన్షన్ ఇవ్వాలని, రెండు వందల యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని, రెండు లక్షల వరకు ఎటువంటి షూరిటీ లేకుండా ముద్ర రుణాలు ఇవ్వాలని, చేనేత వస్త్రాల అమ్మకాలపై 20 శాతము రిబీట్ పునరుద్ధించాలని, హెల్త్ స్కీమ్ అమలు చేయాలని, నూలు, పట్టు పై



40 శాతం సబ్సిడీ ఇవ్వాలని, కేంద్ర బడ్జెట్ లో చేనేత రంగానికి 25 వేల కోట్లు నిధులను కేటాయించాలని తెలిపారు. వేయి 1936 నుండి చేనేత కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాడుతూ చేనేత కార్మికుల సమస్యలపై ఎప్పటికప్పుడు ప్రభుత్వ దిష్టికి దూసుకెళ్తూ, కార్మికుల పక్షాన పోరాడుతున్నట్లు వారు తెలిపారు. ప్రభుత్వాలు చేనేతల చట్టాన్ని తుంగలో తొక్కి, విచ్చలవిడిగా పవర్ రూమ్స్ లో చేనేతరకలు నేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వాటి ఫలితమే నేడు చేనేత పరిశ్రమ తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయిందని తెలిపారు. ఇప్పటికైనా చేనేత పరిశ్రమలు కాపాడవలసిన బాధ్యత కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలదేనని వారు తెలిపారు. ఈ మహాసభకు జిల్లా నలుమూలల నుండి చేనేత కార్మికులు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి రవికుమార్, చేనేత నాయకులు పోలా లక్ష్మీనారాయణ, శ్రీనివాసులు, బాల రంగయ్య, జింక కేశవ, రామాంజనేయులు, మల్లికార్జున, నాగరాజుతో పాటు అధిక సంఖ్యలో చేనేత కార్మికులు పాల్గొన్నారు.

## అధికారంలోకి వచ్చిన వెంటనే

# ప్రజల సమస్యలను పరిష్కరిస్తాం

**- జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని 40 వార్డుల ప్రజల సమస్యలను అధికారంలోకి వచ్చిన వెంటనే తప్పక పరిష్కరిస్తామని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం వారు పట్టణంలోని ఒకటవ వార్డు గూడ్ సెట్ కొట్టాలో, 40వ వార్డు గుట్ట కింద పల్లి లో సేవ్ ధర్మవరం అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వారు ఇంటింటా తిరుగుతూ ప్రజల కష్టాలను అడిగి తెలుసుకున్నారు. తొలుత ఆ వార్డు తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. సేవ్ ధర్మవరం కార్యక్రమంలో వార్డు ప్రజల ద్వారా కొంతమంది వృద్ధులకు కొన్ని నెలలుగా పెన్షన్ రాలేదని, వార్డుల్లో రోడ్లు, డ్రైనేజ్ వ్యవస్థ అస్సలు బాగాలేదని వారు వాపోయారు. సమస్యలు విన్న చిలక మధుసూదన్ రెడ్డి సమస్యలన్నీ అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లి, తదుపరి అధికారంలోకి వచ్చిన తర్వాత పూర్తి దశలో పరిష్కరిస్తామని వారు హామీ ఇచ్చారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలంతా జనసేన పార్టీ,తెలుగుదేశం పార్టీ కు సహకరించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార వికాస విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెస్త శ్రీనివాసులు, బత్తలపల్లి మండల కన్వీనర్ రవి, పట్టణ నాయకులు అడ్డగిరి శ్యామ్, సభ్యులు కడపల సుధాకర్ రెడ్డి, టోపీ సాబ్, జీవి, వెంకటేష్, షఫీ, రాజు, ప్రకాష్, సుధాకర్, కుమార్, స్వామి, మిర్యాల లక్ష్మీనారాయణ, నాగార్జున, సుధాకర్ రెడ్డి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించిన అంగన్వాడీలు



**చిలమత్తూరు, మేజర్ న్యూస్ :** చిలమత్తూరు మండల పరిధిలోని మొరంపల్లి గ్రామంలో అంగన్వాడీల సమ్మె సందర్భంగా కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించిన జయమ్మ, నాగవేణిలకు మద్దతు తెలిపిన గ్రామస్తులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం డౌన్డౌన్ నినాదాలు చేశారు. అలాగే భగభగ మండే సూర్యుని చూడు అంగన్వాడీల సత్తా చూడు అని నినాదాలు చేశారు. అనంతరం పోరాడి తీరుతాం సాధించి తీరుతాం అన్నారు. సకాలంలో అంగన్వాడీల సమస్యలు పరిష్కరించకపోతే వచ్చే 2024 ఎలక్షన్ లో అంగన్వాడీల సత్తా ఏమిటో నిరూపిస్తామని వారు అన్నారు. సీఎం జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ముందు హామీ ఇచ్చి నేటికీ నెరవేర్చక పోవడం బాధాకరం అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్ జయమ్మ, హెల్పర్ నాగువేణి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## 26న శ్రీ అయ్యప్ప స్వామి గ్రామోత్సవం



**కనేకల్ / డి హీరేహాల్, మేజర్ న్యూస్ :** కనేకల్ మండల కేంద్రంలో వెలిసిన శ్రీ అయ్యప్ప స్వామి గ్రామోత్సవం డిసెంబర్ 26వ తేదీన నిర్వహిస్తున్నట్లు ఆలయ గురు స్వాములు చిక్కన్న నాగప్ప తెలిపారు. సందర్భంగా వారు మాట్లాడుతూ డిసెంబర్ 26వ తేదీ గ్రామోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉదయాన్నే స్వామివారిని వేద తాళాలతో వడియారం చెరువు దగ్గరకు తీసుకువెళ్లి వసంతోత్సవం కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. సాయంత్రం నాలుగు గంటలకు స్వామివారిని వెండి రథంపై ప్రత్యేకంగా అలంకరించి పట్టణ పురవీధుల గుండా గ్రామోత్సవం నిర్వహిస్తామన్నారు. కావున భక్తాదులు ప్రజలు ఈ గ్రామోత్సవ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొనాలని తెలిపారు. క్రమంలో మాల వేసిన అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ కిరణ్ కుమార్

# సేవలు మరువలేనివి

**-సంస్మరణ సభలో వక్తలు**

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** నగరంలోని ఉపాధ్యాయ భవన్లో ఏఆర్ కానిస్టేబుల్ ఉరుముల కిరణ్ కుమార్ సంస్మరణ సభ ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ కులాల సంక్షేమ సంఘం అద్యక్షుడు కటిక జయరామ్ ఆద్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ముందుగా కిరణ్ కుమార్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళి అర్పించారు. ముఖ్య అతిథులుగా ఏఆర్ అడిషనల్ ఎస్పీ హనుమంతు ,ఆర్డిటి చైర్మన్ తిప్పేస్వామి, మాజీ గ్రంధాలయ సంస్థ చైర్మన్ గౌస్ మొద్దిన్, పాల్ ,లక్ష్మీనారాయణ కిరణ్ కుమార్ బార్య అనితా, ప్రజా కవి దాసరి ఆదినారాయణ, రామన్న , మాల మహానాడు అద్యక్షుడు ఓబులేసు హాజరయ్యారు. వారు మాట్లాడుతూ కిరణ్ తో వారికున్న అనుబంధా ల్ని గుర్తు చేసుకున్నారు.సమావేశానికి అధ్యక్షత వహించిన కటిక జయరాం ఎస్సీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు కిరణ్ కుమార్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ కుటుంబానికి ఎలాంటి ఆపదలోనైనా తోడుగా ఉంటామని తెలిపారు. అడిషనల్ ఎస్పీ హనుమంతు మాట్లాడుతూ ఆయన సేవలు మరువలేనివని డిపార్ట్మెంట్లో తన యొక్క వ్యక్తిత్వాన్ని సేవల్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు,నరసింహులు, స్వరూప్ కుమార్, ఆంజనేయులు, రంగనాయకులు స్నేహితులు పాల్గొన్నారు.



# ఆదిత్యుని ఆలయంలో ఆధిపత్య పోరు



ప్రసిద్ధ సూర్య దేవాలయం




ఇరువురు ఫోటో పోటీగా
భక్తుల నుంచి సేకరించే విరాళాల పుస్తకాలు

**- ఆందోళనలో గ్రామ ప్రజలు**

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** 13వ శతాబ్దం చోళ రాజుల కాలంనాటి అతి పురాతన ప్రసిద్ధ సూర్య దేవాలయం, మన రాష్ట్రంలో రెండోదిగా, దక్షిణ భారతదేశంలో మూడోదిగా, యా వత్తు భారతదేశంలో ఎనిమిదో దేవాలయంగా, ప్రపంచంలో దక్షిణాది ముఖముగా ఉన్న ఏకైక ఆదిత్య ఆలయంలో ఆధిపత్య పోరు కొన సాగుతోంది. ఆలయ నిర్వహణ తమదంటే తమదే అంటూ ఇటు సూర్యనారాయణ సేవా సమితి, అటు దేవాదాయ శాఖ వివాదానికి తెర తీయడంతో గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తు న్నారు. గత కొన్నేళ్ల కిందట ఆలయ జీర్ణోద్ధరణ వ్యవస్థాపకులు కాశీభట్ల అనంత రామ శర్మ ఉనికి లేని సూర్య దేవాలయాన్ని వెలుగులోకి తీసుకురావడంతో, అప్పటినుంచి సూర్యనారాయణ సేవా సమితి ఆధ్వర్యంలో ఆలయ అభివృద్ధితోపాటు, దేవాలయ నిర్వహణ కొన సాగుతోంది. పవిత్ర రథసప్తమి వేడుకలు సైతం ప్రతి ఏడాది సేవా సమితి ఆధ్వర్యంలో వైభవోపేతంగా కొనసా గుతున్నాయి. ఉన్నఫలంగా గత ఏడాది రథసప్తమి నిర్వహణలో భాగంగా గ్రామంలోని రెండు ప్రధాన రాజకీయ పార్టీల మధ్య వివాదం తలెత్తింది. అధికార పక్షం ఆలయాన్ని దేవదాయ శాఖలో విలీనం చేయాలని, సూర్యనారాయణ సేవా సమితి ఆధ్వర్యంలో ఆలయంలో ఆదిత్యుని ఆలనా, పాలన జరగాలని రెండు వర్గాల మధ్య నెలకొన్న పోరు ఉధృతికి దారి తీసింది. ఎట్టకేలకు దేవదాయ శాఖ స్వాధీన ఉత్తర్వుల తో సూర్య దేవాలయాన్ని తమ స్వాధీనం చేసుకున్న ఎండోమెంట్ అధికారులు గత ఏడాది రథసప్తమి వేడుకలు వేడుకగా నిర్వహించింది. ఆలయ నిర్వహణ ను వదులుకోనీ సూర్యనారాయణ సేవా సమితి ఆలయ స్వాధీనం కోసం దేవాదాయశాఖ ఇచ్చిన జీవోను నిలుపుదల చేయాలని హైకోర్టును ఆశ్రయించగా 2023 మార్చి 10న న్యాయస్థానం స్టే ఆర్డర్ ఇచ్చింది. అప్పటినుంచి స్తబ్దత గా ఉన్న ఇరువర్గాల మధ్య వివాదం రథసప్తమి దగ్గర పడటంతో ఆధిపత్య పోరు తిరిగి తెరపైకి వచ్చింది. తాజాగా 2023 డిసెంబర్ 17 వ తేదీన ఆలయాన్ని ఎండోమెంట్ లో విలీనం చేసుకోవాలని రాష్ట్ర దేవదాయ శాఖ కమిషనర్ నుంచి ఉత్తర్వులు వచ్చినట్లు ప్రకటన విడుదల చేసిన సమూహ మండల ఆలయ అధికారి అంగదాల కృష్ణయ్య ఆలయ నిర్వహణ తమదేనని నిర్వహణ బాధ్యతలు స్వీకరించారు. కోర్టులో వివాదం కొనసాగుతున్న సమయంలో ఆలయాన్ని తిరిగి దేవాదాయ శాఖలో విలీనం చేసి ఉత్తర్వులు జారీ చేయడం కోర్టుదికారం కిందికి వస్తుందని సూర్యనారాయణ సేవా సమితి వాదిస్తోంది. దీంతో దేవదాయ శాఖ, సూర్యనారాయణ సేవా సమితి ఆలయ నిర్వహణ తమదంటే తమదేనని పోటీ పడుతున్నారు. ఇక్కడితో ఆగిపోకుండా స్వామివారికి భక్తులు సమర్పించే కానుకుల కోసం రసీదు పుస్తకాలను ఇరువురు ఆలయం వద్ద ఉంచి విరాళాలు సేకరించడం కొస మెరుపు.

## అంబరాన్నంటిన మధుడి పాఠశాల స్వర్ణోత్సవ వేడుకలు



**అగళి మేజర్ న్యూస్:** మండల పరిధిలోని మధుడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం పూర్వ విద్యార్థులు పాఠశాల స్థాపించి 50 ఏళ్లు పూర్తి కావడంతో మధుడి పాఠశాల స్వర్ణోత్సవ వేడుకలను కనీ విని ఎరుగని రీతిలో అంగరంగ వైభవంగా జరుపుకున్న సంబరాలు అంబరాన్నంటాయి. మధుడి గ్రామంలో ఎటు చూసినా ఫ్లెక్సీలు, బ్యానర్లు, జెండాలు, షామి యానాలతో వేలాదిమంది పూర్వ విద్యార్థులతో కిక్కిరిసి ఒక రకంగా జాతరను తలపించింది. ఈ పాఠశాల స్వర్ణోత్సవ వేడుకలకు 1973 నుంచి పాఠశాలలో చదివిన విద్యార్థులు, గురువులను ఆహ్వానించి బ్యాచ్ ల వారిగా వేదికపై శాలువా కప్పి గురువులను పూలమాలలు మెమొంటోలు మొక్కలు ఇచ్చి సెల్ఫీలు దిగుతూ ఘనంగా పూర్వ విద్యార్థులు గురువులను సత్కరించారు .ఒకేసారి పాత స్నేహితులందరూ ఒకే వేదికపై చేరడంతో తమ పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఈ పాఠశాలలో పనిచేసిన ఉపాధ్యాయులైన ఈరన్న రామిరెడ్డి, చంద్రమోహన్ రెడ్డి రమేష్,రామకృష్ణారెడ్డి, కృష్ణప్ప గురూజీ,మహబూబ్ బాషా, కే టీ హనుమంతరా యప్ప, జగదీశ్వర్, వీర నారాయణస్వామి బాలకృష్ణారెడ్డి, జయకృష్ణ గంగమ్మ, అంబికా, కమలమ్మ చాంద్ బాషా, నాగరాజు, రంగన్న, భవాని, సుధాకర్ శివశంకర్, కృష్ణమూర్తి, వీరారెడ్డి వెంకటరాముడు, నారాయణప్ప, వేణుగోపాల్ ప్రకాష్ రెడ్డి, అక్కలప్ప, రాజశేఖర్, సత్యనారాయణ సోమశేఖర్, వెంకట శివ లను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు గ్రామస్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. గ్రామ ప్రజలందరికీ ఉపాధ్యాయులకు భోజన సౌకర్యం కల్పించారు.

## టిడిపి కార్యాలయంలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు..

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :**
టిడిపి క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు స్వామి దాసు ఆధ్వర్యంలో అనంతపురం పార్లమెంట్ టిడిపి కార్యాలయంలో ఆదివారం ముందస్తు క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి హాజరై కేక్ కట్ చేసి క్రైస్తవ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బిషప్ సామ్యూల్ శ్రీనివాస్, పాస్టర్ రెవ డా ఎస్ కె కృపా దాసులు మాట్లాడుతూ క్రీస్తు మార్గం అందరికీ అనుసరణీయమని పేర్కొన్నారు. క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో క్రిస్మస్ వేడుకలు జరుపుకోవాలన్నారు. మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి, క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఈటె స్వామిదాసు మాట్లాడుతూ జగన్‌కు ఓటేసి తప్పుచేశామనే భావనలో ఇవాళ రాష్ట్రంలోని క్రైస్తవులంతా బాధ పడుతున్నారన్నారని...ఎన్నికల్లో తిరిగి చంద్రబాబుని అధికారంలోకి తీసుకురావాలని వాళ్లంతా ఎదురు చూస్తున్నారని అన్నారు. క్రైస్తవులు, దళితులను అన్ని విధాల ఆదరిం చడంతో పాటు వారి అభ్యున్నతికి బాటలు వేసింది తెలుగుదేశం పార్టీ అన్నారు . ఈ కార్యక్రమంలో దిసభ్య కమిటీ సభ్యులు ఆలం నరస నాయుడు జిల్లా ప్రధాన కార్యదర్శిశ్రీధర్ చౌదరి,తెలుగుదేశం పార్టీ మైనారిటీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సయ్యద్ సైఫుద్దీన్, తెలుగు నాడు టిఎన్టియుసి జిల్లా అధ్యక్షులు పోతుల నరసింహులు, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి దూదేకుల రఫీ పాల్గొన్నారు.

## కొవ్వొత్తులతో అంగన్వాడీల నిరసన



నల్లమాడ, మేజర్ న్యూస్ : గత కొన్ని రోజులుగా అంగన్వాడి కార్య కర్తలు, ఆయాలు తమ సమస్యలు పరిష్కరిం చాలని నిరసన కార్య క్రమాలతో పాటు జిల్లా కేంద్రం లో వివిధ యూ నియన్ తో కలిపి అనేక ఆందోళన కార్య క్రమం నిర్వహిం చడం జరిగింది. ప్రభుత్వం ఇప్పటివరకు సాను కూలంగా స్పందించ కపోవడంతో ఆందోళన మరింత ఉదృతంగా చేయడం కోసం ఆది వారం నల్లమాడలో కొవ్వొత్తుల నిరసన కార్యక్రమాన్ని చేపట్టి, స్థానిక బీసీ హాస్టల్ నుంచి బస్టాండ్, మూ డు రోడ్ల కూడలి వరకు నిర్వహించి అక్కడే మానవహారం ఏర్పడి నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తమ సమస్యల పరిష్కరిం చేంతవరకు ఆందోళన విరమించే ప్రసక్తే లేదని యూనియన్ ఒడిసి సెక్టార్ నాయకురాలు రంగమ్మ, మండల నాయకురాలు పద్మావతి, కమలమ్మ, లక్ష్మీదేవి, రమణమ్మ, స్వర్ణ, తులసమ్మ, గాయత్రి, రామాం జనమ్మ, నాగేశ్వరి తదితరులు పేర్కొ న్నారు. ఈ కార్య క్రమంలో మూడు సెక్టా ర్ల నుంచి అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు తరలివచ్చారు.

## రాయలసీమ పొలిటికల్ చైర్మన్‌గా వెంకటేష్

ముదిగుబ్బ, మేజర్ న్యూస్:



స్థానిక ఆర్యవైశ్య ప్రముఖుడు వంకదారి వెంకటేష్ ఆర్యవైశ్య మహాసభ రాయ లసీమ పొలిటికల్ చైర్మన్గా రెండవసారి ఏకగ్రీవంగా ఎంపిక య్యారు. ఈ మేరకు ఆదివారం ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు ఒక ప్రకటనలో పేర్కొ న్నారు. ఈ సందర్భం గా వెంకటేష్ మాట్లాడు తూ వాణిజ్య, సేవ రంగాలలో గుర్తింపు పొందిన ఆర్యవైశ్య లు రాజకీయ రంగంలో వెనకబడి ఉన్నారని, జనాభా దామాషా మేరకు వారికి ప్రాధా న్యత సాధించడానికి సంఘం పెద్దలు ఆశీర్వాదం, సహాయ సహకారాలతో కృషి చేస్తానన్నారు. పార్టీల కతీతంగా అన్ని రాజకీ య పార్టీలు, ఆర్యవై శ్యులకు రానున్న ఎన్ని కలలో శాసనసభ, పార్ల మెంటు స్థానాలు కేటాయించాలని కోరారు. వాటి సాధన కోసం తన వంతు కృషి చేస్తానని, తనపై నమ్మకం ఉంచి తనకు పదవి అప్పజెప్పిన పెద్దల నమ్మకం వమ్ము కాకుండా ఆర్యవైశ్యుల అభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి చేయూత నందిస్తా నన్నారు.

### ప్రభుత్వ నిర్లక్ష్య చీకటి తొలగాలంటూ...

## కొవ్వొత్తులతో నిరసన

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :



తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం 13 రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వా డీలు తీవ్రస్థాయిలో ఆందోళనలు చేపడు తున్న ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహ రిస్తోందని, అంగన్వాడీ డిమాండ్ల పరిష్కారంపై నెలకొన్న ప్రభుత్వ నిర్లక్ష్య చీకటి తొలగా లంటూ ఆదివారం స్థానిక జాతీయ రహదారిపై సిఐటియు ఆధ్వర్యంలో అంగ న్వాడీలు కొవ్వొత్తు లతో నిరసన వ్యక్తం చేశారు. తమ డిమాం డ్ల ను ప్రభుత్వం తక్షణమే పరిష్క రించాలని లేని పక్షంలో ఆందోళన ఉధృతి పెంచుతామని వారి ఈ సందర్భంగా హెచ్చరిం చారు. ఈ కార్యక్ర మంలో సిఐటియు నాయ కులు ఆటో పెద్దన్న, బండల వెంకటేష్, బాబు, రజియా తదితరులు పాల్గొన్నారు.

## కొవ్వొత్తులు వెలిగించి అంగన్వాడీల నిరసన..

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :
తమ న్యాయమైన డిమాండ్లను పరిష్క రించాలని ఆదివారం రాత్రి అంగన్వాడీ కార్య కర్తలు, స్థానిక అంబే ద్కర్ సర్కిల్ నందు కొవ్వొత్తులు వెలిగించి నిరసన చేపట్టారు. గత 12 రోజులుగా, కనీస వేతనం చెల్లించాలని, మినీ సెంటర్ మెయిన్ సెంటర్లుగా మార్చాలని, పదోన్నతులు, ఇతర సమస్యలు పరిష్కరించాలని సమ్మె చేస్తున్న ప్రభుత్వం, అరకొర సమస్యలు తీరుస్తామని కాలయాపన చేయడం ఎంతవరకు, సమం జసమని అంగన్వాడి కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేశారు. వీరికి సిఐటియు మద్దతు నిచ్చింది. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు మాట్లా డుతూ, అంగన్వాడి కార్యకర్తల సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించి వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ సర్కిల్ నుండి, బస్టాండ్ వరకు కొవ్వొత్తులు వెలిగించి, నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు శ్రీరాములు, లక్ష్మీనా రాయణ, అంగన్వాడి కార్యకర్తలు, రంగమ్మ, మణి మాల, ఆదిలక్ష్మి, విమలమ్మ, ఆశీర్వాదమ్మ, అంగన్వాడీ కార్యకర్తలు ఆయాలు పాల్గొన్నారు.

